సంపుటి: 1 | సంచిక: 136 | పేజీలు: 6 | వెల: 2/- www.yaadharthavaadhi.in గురువారం, 15 డిసెంబర్ 2022

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

అమిత్ అరోరాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలతో ఈడీ అరెస్ట్ చేసింది

2లో..

కాలువలో పడిపోయిన బస్సు

14 నెలల చిన్నారితో సహా ఆరుగురు మృతి

ఉత్తర్ ప్రదేశ్ డిసెం15 14(యదార్థవాది) : ఉత్తర ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 60 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు, డీసీఎంను ఢీకొని కాలువలో

మిగతా 2లో..

నాడు తెలంగాణ కోసం నేడు దేశం కోసం

ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కేసీఆర్

భారీగా పాల్గొన్న టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

తొలి దశలో ఏపీ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల్లో పోటీ

హాజరైన అఖిలేష్ యాదవ్, కుమారస్వామి తదితర నేతలు

న్యూఢిల్లీ డిసెంబర్ 14 (యదార్థవాది) దేశ రాజకీయాల్లో అపూర్వ మట్టం ఆవిష్కృతమైంది. దేశంలో గుణాత్మక మార్పు కోసం పాటు పడిన తెలంగాణ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇవాళ ఢిల్లీలో పార్టీ జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించి, పార్టీ జాతీయ జెండాను కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు జాతీయ, రాష్ట్ర నేతలు అభినందనలు తెలిపారు. అనంతరం రాజశ్యామల యాగం పూర్ణాహుతికి ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి హాజరయ్యారు. మరోవైపు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన పార్టీ శ్రేణులు, ముఖ్య నేతలతో సందడి వాతావరణం నెలకొంది. ఢిల్లీలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సీఎం భార్య శోభ, ఎమ్మెల్సీ కవిత, మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్, ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎంపీ కవిత, హైదరాబాద్ నగర మేయర్

మిగతా 2లో..

బీఆర్ఎస్ వైరస్‌కు... బీజేపీ వ్యాక్సిన్‌తో విరుగడ

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

ఏడాదిన్నర కాలంలో... లక్షన్నర ఉద్యోగాలు

- భారీగా పెరిగిన ఐటీ ఎగుమతులు
- ఆటోమోటివ్ రంగంలో బోష్ మరింత రాటుదేలుతుంది
- అత్యధిక వృద్ధి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ
- బోష్ కంపెనీ స్మార్ట్ క్యాంపస్‌ను ప్రారంభించిన మంత్రి

హైదరాబాద్, డిసెంబర్ 14 (యదార్థవాది): హైదరాబాద్‌లో బోష్ కంపెనీ స్మార్ట్ క్యాంపస్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మొత్తం నమూనా విధానంలో హైదరాబాద్ నగరం మొత్తంలో రేపటి కేటీఆర్ అన్నారు. నగర అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషులుడే ఉన్నారని, అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరంలో గత ఏడాదిన్నర కాలంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. అత్యధిక వృద్ధి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రం నుంచి ఐటీ ఎగుమతులు భారీగా పెరిగాయని మంత్రి తెలిపారు. భారతదేశంలోని మూడో వంతు ఉద్యోగాలు హైదరాబాద్‌లోనే ఉన్నాయని చెప్పారు. బోష్ అతిపెద్ద కంపెనీ, స్మార్ట్‌సిటీ కొత్త యుగం మొదలైంది. ఇక్కడే ఆవిష్కరణలు పేర్చిన్నాయి. ఆటోమోటివ్ రంగంలో బోష్ మరింత రాణించాలని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి కేటీఆర్ తెలిపారు. మొబిలిటి స్మార్ట్ సిటీగా హైదరాబాద్‌ను తెలంగాణ ప్రభుత్వం

మిగతా 2లో..

శీతాకాల విడిదికి హైదరాబాద్

రానున్న రాష్ట్రపతి

- 26న బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస
- రాష్ట్రపతి రాక నేపథ్యంలో కలెక్టర్ సమీక్ష

మేడ్చల్ కలెక్టరేట్ డిసెంబర్ 14 (యదార్థవాది) భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికి ఈనెల 26న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందాని ఆయా శాఖల అధికారులు వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. రాష్ట్రపతి రాక నేపథ్యంలో జిల్లా

మిగతా 2లో..

విద్యను ధ్వంసం చేసినట్లే...

వ్యవసాయాన్ని ధ్వంసం చేస్తున్న కెసిఆర్

- తెలంగాణలో పాలం కరిగి, తెలంగాణ రాష్ట్రంలో పాలం కరిగి అమెరికాలో ఉండే బిజినెస్ మాన్ బ్యాంకు అకౌంట్ లో లక్షల్లో రైతుబంధు వేస్తున్నారు
- రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఫైర్

హైదరాబాద్ డిసెంబర్ 14 (యదార్థవాది) విద్యను ధ్వంసం చేసినట్లే వ్యవసాయాన్ని ధ్వంసం చేస్తున్నారని సీఎం కేసీఆర్ పై రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో దుర్భర్లపు

మిగతా 2లో..

బీఆర్ఎస్‌కు ఓ రోజు ఇదే గతి పడుతుంది

- పోలీసుల ముసుగులో రౌడీలతో దాడులు
- ప్రగతి భవన్‌ను ముట్టడికి యత్నం
- రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసనలు
- కాంగ్రెస్ పార్టీ దాటాను మొత్తం చోర్‌చేశారు
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆగ్రహం
- నన్నూ అరెస్ట్ చేయండి: మాణిక్యం ఠాకూర్

హైదరాబాద్ డిసెంబర్ 14 (యదార్థవాది) కాంగ్రెస్ వార్ రూం పై పోలీసుల దాడికి నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు ధర్నాకు దిగాయి. గాంధీ భవన్ నుంచి ప్రగతి భవన్ ముట్టడికి కాంగ్రెస్ నేతలు బయలు దేరారు.గేటు వద్ద బారికేడ్లను పెట్టి పోలీసులు అడ్డుకున్నారు. పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే గాంధీభవన్ వద్ద ఉద్రిక్త రోటు చేసుకుంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు నినాదాలు చేశారు. సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ నేతలు దహనం చేశారు. గాంధీభవన్ వద్ద కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు.

అయితే కాంగ్రెస్ నాయకులు ధర్నా చేపట్టక ముందే తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వార్ రూంపై పోలీసుల దాడి నేపథ్యంలో ఒక ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. తన ప్రకటనలో ఆయన "అధికారం ఉంది కదా అని టీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టమునోరంగా

మిగతా 2లో..

వచ్చే ఏడాది... విశాఖ నుండే పరిపాలన

- రాష్ట్రానికి భవిష్యత్ విశాఖపట్నం అని జగన్ నమ్ముతున్నారు
- ఉగాది నాటికి విశాఖలో వైసీపీ ఆఫీస్ నిర్మాణం
- మంత్రి గుడివాడ అమర్నాథ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి డిసెంబర్ 14 (యదార్థవాది): మంత్రి గుడివాడ అమర్నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది నుంచి విశాఖలో పరిపాలన ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. ఉగాది నాటికి వైసీపీ కార్యాలయం నిర్మాణం పూర్తవుతుందన్నారు. ఈ భవనమే వైసీపీ

మిగతా 2లో..

రాహుల్ అడుగులో... అడుగేసిన రఘురాం రాజన్

- సవాయ్ మాధోపూర్‌లో భారత్‌జోడో యాత్ర
- జోడో యాత్రలో పాల్గొన్న ఆర్థిక మాజీ గవర్నర్

మాధోపూర్ డిసెంబర్ 14(యదార్థవాది) కాంగ్రెస్ పార్టీ చేత ప్రజల్లో జవసత్వాలు నింపాలంటే లక్ష్యంతో, పార్టీకి పూర్వవైభవాన్ని తేవాలని భారత్ జోడో యాత్రను ప్రారంభించింది. రాహుల్ గాంధీ గత మూడు నెలల నుంచి పలు రాష్ట్రాల్లో పాదయాత్ర చేస్తున్నారు. ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు పలువురు సెలబ్రిటీలు, బాలీవుడ్ నటులు భారత్ జోడో యాత్రలో రాహుల్

మిగతా 2లో..

ధరణికోట నుంచి ఎర్రకోటకు రైతుల యాత్ర

2లో..

- మూడు ముక్క లాటను ఆపకపోతే దేశం ఐదు ముక్కలవుతుంది
- షెడ్యూల్ ను విడుదల చేసిన అమరావతి రైతు పరిరక్షణ సమితి
- డిసెంబర్ 17న ఢిల్లీ లోని జంతర్మంతర్ లో ధర్నా

కేసీఆర్ కుమారుడు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు విస్తరించాలని యోచిస్తున్నారు. దల్లోకి బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి హాజరు కాలేక పోతున్నానని పెద్దదిరంగా బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం సందర్భంగా పార్టీ శ్రేణులకు బదిగ రెండు లేఖలను పెట్టబడి సమావేశాల నిమిత్తం ఢిల్లీలో ఉన్నారు. బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవుకు అప్పగించినట్లు సమాచారం. సంక్రాంతికి ఏపీలో బీఆర్ఎస్ అడుగుపెట్టి చేస్తున్నారు. కొరి దశలో ఏపీ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల్లో పోటీ చేయాలని భావిస్తున్నారు.

బీఆర్ఎస్ వైరస్‌కు బీజేపీ వ్యాక్సిన్‌తో విరగడ

కరీంనగర్,డిసెంబర్14(యదార్థవాది) : బీఆర్ఎస్ ఒక వైరస్ బీజేపీ ఒక వ్యాక్సిన్' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అభివర్ణించారు. వైరస్ కావాలా వ్యాక్సిన్ కావాలా ప్రజలే తేల్చుకోవాలని అన్నారు తనను ప్రశ్నించిన ఏర్పాటు అయిన ఫ్యాక్ట్‌లపై బండి సంజయ్ స్పందించారు. ఎంపీగా తాను ఏం చేశారో చెప్తున్నాను, ముందు మీరేం చేశారో చెప్పాలని అన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఉప్పారి పల్లి శివిరం వద్ద ఫ్రెస్ మీట్ లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతి రోజు లాగే అధికార పార్టీపై బండి సంజయ్ మండిపడ్డారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు నిర్వాసితులను ఎందుకు పట్టించుకోవడం లేదు? కొండగట్టు బస్సు ప్రమాద మృతుల కుటుంబాలను ఎందుకు ఆదుకోవడం లేదు? బీజేపీ కార్యకర్తలు సహనాన్ని పరీక్షించవద్దు. మేము ఫ్లైట్‌లు పెట్టడం మొదలు పెడితే మీరు ముఖం కూడా ఎత్తుకోలేరు. తెలంగాణ ప్రభుత్వం మాకాలని ప్రజలంతా కోరుకుంటున్నారు. ఫైలట్ రోహిత్ రెడ్డితో హాయిగా ఢిగా ఎందుకు స్టేట్‌మెంట్ ఇప్పించాలో సీఎం చెప్పాలి. తెలంగాణలో, హైదరాబాద్ డ్రగ్స్ కేసు వ్యవహారాన్ని పిలిచిపెట్టబోం తన ఎమ్మెల్యేలు కొందరు చేసిన తప్పుల పిట్టలను తన దగ్గర పెట్టుకొని వారిని సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. నయీమ్ కేసు డ్రగ్స్ కేసులు వంటి వాటిపై గతంలో చేసిన సిట్ నివేదికలు ఏమయ్యాయి? ఇప్పుడు ఎందుకు హడావుడి చేస్తున్నావ్ అంటూ బండి సంజయ్ ప్రశ్నించారు. నారాయణపూర్ చెరువు ముంపు గ్రామాల బాధితుల సమస్యలు పిలవనంతోపాటు వివిధ వర్గాల ప్రజలతో బండి సంజయ్ మమేకం కానున్నారు. ఈ పాదయాత్రలో బండి సంజయ్ కరిత్నం, కోట్ల నరసింహుల పల్లి, కొండనపల్లి, దేవరాజు పల్లి, వెదర మీదుగా కొత్తపల్లి చేరుకోనున్నారు. దిశెకి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అయిదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టేటి మగియనుండటంతో పెద్ద ఎత్తున రాష్ట్ర నాయకులు కరీంనగర్ కి చేరుకుంటున్నారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సభకు హాజరు కానుండటంతో భారీ జన సమీకరణ చేసే సన్నాహాలు చేయడం ద్వారా టీఆర్ఎస్ కి సమాధి నిదానాలే లక్ష్యంగా బీజేపీ పనిచేస్తోంది. కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ముగింపు సభ జరగనుంది.

బీఆర్ఎస్‌కు ఓ రోజు ఇదే గతి పడుతుంది

మొదటిపేజీ తరువాయి...

కొందరు పోలీస్ అధికారులతో ప్రజాస్వామ్యాన్ని భయభ్రాంతులకు గురి చేస్తుంది. మీరు అధికారం కోల్పోయిన రోజు ఇదాంటి పరిస్థితే మీకు వస్తే ఆ రోజు మీరు ఏ ముఖం పెట్టుకొని మాట్లాడగలుగుతారు. ప్రజాస్వామ్య పద్ధతిలోనే కాంగ్రెస్ పార్టీ ఉద్భవించి, న్యాయ పోరాటం చేయడం జరుగుతుంది. కాని ప్రజాస్వామ్యాన్ని భాగా చేసే ప్రయత్నాలను తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుంది. టీఆర్ఎస్ ప్రభుత్వానికి, కొంతమంది పోలీస్ అధికారులకు కాంగ్రెస్ పార్టీ నుంచి హెచ్చరిక అని జగ్గారెడ్డి తెలిపారు. పోలీసుల మనుగుతో రోడ్లలో దాడులు చేశారని, పోలీస్ బస్ చేస్తే కనీసం లిస్టు చేయరుని టీఆర్ఎస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చట్టాలు పట్ల ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాల మీద దాడి దాన్లా తమ అధికారాన్ని పదిలం చేసుకోవడానికి రాజకీయ దాడి చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం వందలాది మంది పోలీసులతో కాంగ్రెస్ వార్ రూమ్ పై దాడి చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో వార్ రూంలో పర్మిషన్ లేదంగా చేసి, సీజ్చాయిస్తే దాడి చేశారని నిప్పులు చెరిగారు. షబ్బీర్ అలీ, మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్ చాలామంది నాయకులపై మళ్లీ దాడి చేశారని ఆరోపించారు. వర్చిత పిర్యాదు ఏమారయిన ఏపీ చూపించకుండా దాడి చేశారని మండిపడ్డారు. పోలీసుల మనుగు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాలాను మొత్తం చోరీ చేశారని ఆరోపణ చేశారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ కార్యకర్తలు దాటుకుంటూ ఉండాలని అన్నారు. రాష్ట్ర పోలీస్ అధికారులుకు ఫోన్ చేసిన కనీసం స్పందించట్లేదని మండిపడ్డారు. పార్టమెంటు సభ్యుడిగా ఫోన్ చేస్తే కనీసం లిఫ్ట్ చేయరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర పోలీసులు పోలీసులా లేకపోతే దొంగలా అంటూ ప్రశ్నించారు రేవంత్. పోలీసులు కిరాయి గుండాల లాగ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ పాదయాత్రకు మంచి స్పందన వస్తోందని అన్నారు. పాదయాత్రలో ఆయన లేవనెత్తుతున్న అంశాలు నచ్చకనే నరేంద్ర మోదీకి కేసీఆర్ కి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ స్టాటజీ టీంపై దాడి చేశారంటే, రాహుల్ గాంధీ పాద యాత్రలో ఏం మాట్లాడాలో ఆ స్టాటజీ టీం చెప్పిందని రేవంత్ హెచ్చరించారు. హైదరాబాద్ కమిషనర్ ఆఫ్లాసుపెరంగా వ్యవహరిస్తున్నారని రాజాసింగ్ ఆరోపించారు. తన అంశంపై పార్లమెంట్లో మాట్లాడుతూ తన అంశాన్ని జాతీయ స్థాయిలో చర్చ జరిగేలా చర్యలు తీసుకుంటలనున్నారు. కేసీఆర్ ఆగడాలను దేశ ప్రజలకు తెలియజేస్తామన్నారు. కాంగ్రెస్ ఏంపీ ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సమీపకోర్టు తీర్పును రాష్ట్ర పోలీసులు ఉల్లంఘించరని అన్నారు. కిలకుంటల్లో కవిత లిక్విర్ స్కాంలో ఇన్నాల్లు ఉండని నేత వాస్తుంగా బందరిలో కేసులు పెట్టారన్నారు. ఆ ఫైస్కర్ పోస్టు వల్ల రాష్ట్ర పోలీసులకు ఏమి ఇబ్బంది కరం లని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కనుగోలు అరెస్టుపై ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాకూర్ స్పందించారు. నామాజాక వాదృచ్చాలతో పోస్టింగులు చేసినందుకు సునీల్ కనుగోలుపై దాడులు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. ఆయన కార్యాలయంలో 50 కంప్యూటర్లను పోలీసులు ఎత్తుకెళ్లారని ఆరోపించారు. ఇంకో బదుగురు తన పార్టీ నేతలను కూడా అక్రమంగా అరెస్టు చేశారని, కనీసం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని అన్నారు. ఇప్పుడు తాను కూడా అవే పోస్టింగులు చేస్తున్నానని తనను కూడా అలాగే అరెస్టు చేయాలని ఛాలెంజ్ చేశారు. తన మేనకు మాణిక్యం ఠాకూర్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త సునీల్ కార్యాలయం ఉన్న హనాపూర్ ఇన్నార్బిట్ మాల్ సమీపంలో ఉండగా, అందులో సోదాలు జరిగాయి. సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్ట్‌లు పెడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ రైడ్ జరిగినట్టుగా కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. సోదాల సందర్భంగా సునీల్ కార్యాలయంలోని సిబ్బంది నెట్ ఫోన్లను పోలీసులు స్విచ్ఆఫ్ చేయించారు. ఆఫీసులోని కంప్యూటర్లు, లాప్ టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. సునీల్? కనుగోలు టీమ్? గత కొంత కాలంగా కాంగ్రెస్ కోసం పని చేస్తూ ఉంది. మరోవైపు నిజామాబాద్ జిల్లా ఛాలీస్ కార్యాలయాన్ని యావత్తు కాంగ్రెస్ నేతలు ముట్టడిచారు. కార్యాలయంలోకి రొచ్చుకోట్లే ప్రయత్నం చేసిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడుకున్నారు. టీఆర్ఎస్ పార్టీ గేట్లకు కాంగ్రెస్ కెంచాలను కట్టడంతో ఉధిక్తత నెలకొనింది. పరిస్థితి ఉధిక్తంగా మారడంతో.. యూత్ కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. సునీల్ కనుగోల్ వార్ రూమ్ సీజ్ చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ నాయకులు కొందరు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

అమిత్ అరోరాకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

ఢిల్లీ,డిసెంబర్ 14 (యదార్థవాది) లిక్కర్ స్కాం కేసులో కీలక నిందితుడిగా ఉన్న వ్యాపారి అమిత్ అరోరాను ఢిల్లీ రౌస్ అవెన్యూలోని సీబీఐ స్పెషల్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. అమిత్ ను డిసెంబరు 28 వరకు కస్టడీకి పంపుతూ సీబీఐ స్పెషల్ కోర్టు స్పెషల్ జడ్జి ఎన్.కె.నాగ్ పాల్ ఆదేశాలు జారీ చేశారు. అంతకు ముందు 14 రోజుల పాటు అమిత్ అరోరాను ప్రశ్నించిన ఎస్సీ.స్పెషల్ డైరెక్టర్‌లేట్ (ఈడీ)బృందాల కోర్టులో ప్రవేశపెట్టింది. అమిత్ అరోరా ఇంకా తమ కస్టడీలో ఉండాల్సిన అవసరం లేదని ఈడీ తరపు న్యాయవాది, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్.కె.మట్టా తెలపడంతో కోర్టు తాజా నిర్ణయాన్ని తీసుకుంది. లీక్డ్ లిక్కర్ స్కాంలో ఆరో అరెస్టు అమిత్ అరోరాదే. మనీలాండరింగ్ కు పాల్పడ్డారనే అభియోగాలతో ఆయనను ఈ అరెస్ట్ చేసింది.

ఎస్సై ఈవెంట్‌లో పాసైన తల్లీకూతుళ్లు

మొదటిపేజీ తరువాయి...

పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్ పుట్ విభాగాలలో పోటీ పడి ఇద్దరూ అర్హత సాధించారు. ఖమ్మం రూరల్ మండలం రాపన్న పేట గ్రామానికి చెందిన దళిత కుటుంబంలో పుట్టిన నాగమణి. విద్యార్థి దశనుండి ఇటు చదువులోనూ, అటు క్రీడల్లోనూ చాలా చురుకైన విద్యార్థిని. పాఠశాల, కళాశాల క్రీడల్లో రాష్ట్ర స్థాయి బహుమతులు ఎన్నో అందుకుంది. ఆర్థిక పరిస్థితులు, పైగా అదేమో కానందంతో తండ్రి పెళ్లి చేసి, అత్తారింటికి పంపించారు. అయినా నాగమణిలో మాత్రం ఏదో సాధించాలన్న తపన. ఆ కసితోనే ఆంగన్ వాడి ఉద్యోగం సాధించింది. పోలీసు కానాలనే తన చిన్నప్పటి కోరిక మేరకు పోలీసుగార్లు ఉద్యోగం సాధించింది. ఆ తర్వాత సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం బహు బాగా అంచెలం చెబుగా తన పట్టుదలతో ఎదిగింది. అయినా సంతృప్తి చెందని కానిస్టేబుల్ నాగమణి తన ఏదైన పట్టున ఎస్సై నోటిఫికేషన్ లో దరఖాస్తు చేసుకొని, తన కూతురు ఫలితానికోసో దరఖాస్తు చేయించింది. ప్రిలిమ్స్ లో నెగ్గి, తనకున్న అనుగాహనతో గ్రౌండ్ కు కూతురును తీసికెళ్ళి, తనతో పాటు కూతురికి మెళకువలు నేర్పింది. అదృష్టం కొద్దీ తల్లికూతుళ్లకి ఒకే రోజు ఈవెంట్ కావడం, మళ్లీ ఒకే బ్యాచ్ కావడంతో తల్లి కూతుళ్లు పోటీ పడి మరీ అర్హత సాధించారు. ఇది చూసిన అక్కడి పోలీసు అధికారులు, మిగతా అభ్యర్థులు తమనుకు మించిన తపన తో అభినందించారు. వెంటనే కి ఫోటో కొట్టి, పోలీసు ఉద్యోగానికి కళ్లకూ తుళ్ళు అనే ట్టైటిల్ పెట్టి, సోషల్ మీడియాలో పెట్టడంతో ఆ పోస్ట్ కాస్త ఇపుడు తెలుగు రాష్ట్రాల్లో వైరల్ ఇవుతోంది. ప్రస్తుతం నాగమణి ముబుగు పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుంది.

ఏడాదిన్నర కాలంలో... లక్షన్నర ఉద్యోగాలు

మొదటిపేజీ తరువాయి...

కనసత్తు చేస్తేంది. క్వాల్‌కామ్ లాంటి సెమీకండక్టర్ కంపెనీలు హైదరాబాద్‌లో దూసుకుపోతున్నాయి. ఫిభవరిలో హైదరాబాద్‌లో ఫార్మలా-ఇ నిర్వహిస్తామని భవిష్యత్తులో తెలిపారు. భారతదేశంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తొలి నగరం హైదరాబాద్ అని ఆయన పేర్కొన్నారు. ఈవీటీ సమ్మిట్‌ను ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆయన అతాభావం వ్యక్తం చేశారు. కాగా తెలంగాణకు చెందిన కళ్యాణి రాఖీ ఆమ్నాన్డ్ స్టడీస్(ఇగ్నిఫిఎస్) సంస్థ.. భారతీయ రక్షణ దళాలకు మిస్సైళ్లను అందచేస్తున్నది. సుమారు పంద మిస్సైల్ కిట్స్‌ను ఇండియన్ ఆర్మీకి కళ్యాణి సంస్థ అప్పగిస్తుంది. ఇందియాలో రొబొసెర్ క్లిప్ జులను ఉత్పత్తి చేస్తున్నారు. అది కూడా హైదరాబాద్ ఆధ్వర్యం క్లిపజులను తయారీ చేయడం విశేషం. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ స్పందించారు. తెలంగాణకు చెందిన కళ్యాణి సంస్థ .. భారతీయ ఆర్మీకి మిస్సైల్ కిట్స్ అందించడం గర్వంగా ఉందని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆయిన తన ట్విట్టర్‌లో ఇవాళ ఓ పోస్టు చేశారు. రక్షణ రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నట్టు మంత్రి కేటీఆర్ తెలిపారు. బాబా కళ్యాణ్ జీకి తన ధన్యవాదాలు అంటూ మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇజ్రాయిల్ కంపెనీ రాఫెల్ భాగస్వామ్యంతో కళ్యాణి సంస్థ హైదరాబాద్‌లో మిస్సైల్ తిజులు తయారు చేస్తున్నది. ప్రాణాంతకమైన ఆ క్షిపణిని ఢీల్లీలో డెవలప్ చేసింది. అర్మీ, నేవీ, వైమానిక దళాలు ఈ క్షిపణులను వాడుతున్నాయి. మధ్యప్రదేశ్ చెందిన సర్వేస్ టు ఎయిర్ మిస్సైళ్లను సుమారు 30 శాతం వరకు దీఆర్డీఓనే డెవలప్ చేసింది. మిస్సైల్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను కూడా దీఆర్డీఓ అభివృద్ధి చేసింది. ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ సంస్థ తమ మిస్సైల్ సిస్టమ్‌కు చెందిన 70 శాతాన్ని డెవలప్ చేసింది. రాబన్న నాలామోళలో చెయ్యి మిస్సైల్ కిట్స్‌ను ఆర్మీకి అందించనున్నట్లు కళ్యాణి గ్రూప్ చీఫ్ బాబా కళ్యాణి తెలిపారు.

బాలానగర్ డివిజన్ జిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బాలానగర్ లోని అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు చాక్లెట్లు బిస్కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రెసిడెంట్ శివరంజని , వైస్ ప్రెసిడెంట్ వాణిశ్రీ, జనరల్ సెక్రెటరీ సంధ్య, రజత,సంగీతాలు పాల్గొన్నారు.

బాలానగర్ డిసెంబర్ 14 (యదార్థవాది)

శీతాకాల విడిదికి హైదరాబాద్ రానున్న రాష్ట్రపతి

మొదటిపేజీ తరువాయి...

అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్యతో కలిసి జిల్లాలోని ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ ఈనెల 26న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిదికి హైదరాబాద్ కు రానున్నారని తెలిపారు. రాష్ట్రపతి ప్రత్యక్ష విమానంలో జిల్లాలోని హాకింపేట ఎయిర్పోర్టుకు ముందుగా చేరుకొంటారని ఆక్షర నుంచి బొల్లారంకు రోడ్డు మార్గం ద్వారా వెళ్లారని కలెక్టర్ అధికారులకు వివరించారు. ఈ నేపథ్యంలో హాకింపేట ఎయిర్ పోర్టులో రాష్ట్రపతి రాక సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, అవసరమైన మందులు, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉండాలని ఆ శాఖ జిల్లా అధికారి డాక్టర్ శ్రీనివాస్ కు సూచించారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు ఇరవై నాలుగు గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని ఈ విషయంలో నిమాణం ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాకింపేట ఎయిర్ పోర్టుకు చేరుకోగానే అవసరమైన పోలీసు సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని ప్రొటోకాల్ ప్రకారం ఆమెను అహ్వానించేందుకు వచ్చే వారిని మాత్రమే పంపాలని పోలీసులకు తెలిపారు. దీంతో పాటు ఎయిర్ పోర్టు నుంచి రోడ్డు మార్గాన రాష్ట్రపతి బయలుదేరే వెళ్ళే సమయంలో అవసరమైన బందోబస్తు కల్పించడంతో పాటు ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో నిమాణం ఇతర పోలీసు అధికారులకు పనిచేయాలని సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్యతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి లింగ్నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఏసీపీ రామలింగారెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి జానకీరెడ్డి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీలు రవి, మల్లయ్య, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

వచ్చే ఏడాది... విశాఖ నుండే పరిపాలన

మొదటిపేజీ తరువాయి...

ప్రధాన కార్యాలయం కాబోతుందని తెలిపారు. విశాఖలో రెండో రోజు వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనా ఫిషీలర్‌లో జగనన్న సుస్థిరత్వ సంస్కృతిక సంబరాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి విశాఖ జిల్లా వైసీపీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు రోజా, విడదల రజనీ, గుడివాడ అమర్నాథ్, ఎమ్మెల్యేలు నాగిరెడ్డి, రామచంద్రారెడ్డి, గణేష్ కుమార్, అదీప్ రాజ్, ఎమ్మెల్యేలు వంశీ, చరుదు కళ్యాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి భవిష్యత్ విశాఖపట్నం అని సీఎం జగన్ బలంగా నమ్ముతున్నారని మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. 175 స్థానాల్లో విజయం సాధించాలన్న సీఎం లక్ష్యం నెరవేర్చే ప్రయత్నం విశాఖ నుంచే ప్రారంభం కానుంది పిలుపునిచ్చారు. విశాఖలో జగనన్న సుస్థిరత్వ సంస్కృతిక సంబరాలు జరగడం సంతోషకరమని.. సీఎం వైఎస్ జగన్ జన్మదిన సందర్భంగా కళలను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను అందరూ కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అటు ఉమ్మడి విశాఖ జిల్లా వైసీపీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగనన్న సుస్థిరత్వ సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా నాలుగు ప్రాంతాల్లో జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికే తిరుపతి, గుంటూరు-విజయవాడ, రాజమండ్రిలో సుస్థిరత్వ సంబరాలు పూర్తయ్యాయని చెప్పారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశాఖ ఎంతో ప్రాముఖ్యత కలిగిన పర్యాటక ప్రాంతం అని, విశాఖను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని వైవీ సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళలు అన్నింటినీ ప్రోత్సహిస్తామన్నారు. మంత్రివైవి మంత్రి విడదల రజనీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సుస్థిరత్వ సాంస్కృతిక సంబరాలు పండగలా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మంత్రి రోజాకు అభినందనలు తెలిపారు

ధరణికోట నుంచి ఎర్రకోటకు రైతుల యాత్ర

అమరావతి డిసెంబర్ 14(యదార్థవాది) : యాత్రను అత్యాతురితంగా ఆపివేస అమరావతి రైతులు ఈసారి తమ పాదయాత్రను 'ధరణికోట నుంచి ఎర్రకోట వరకు' పేరుతో చేయనున్నారు. అమరావతి ఒకప్పటి పేరే ధరణికోట. దీన్ని రాష్ట్రకూటకు అని కూడా పిలిచేవారు. ఇక ఎర్రకోట ఢల్లీలో ఇప్పు సంగతి తెలిసినదే. ఈ నేపథ్యంలో ధరణికోట నుంచి ఎర్రకోట వరకు అనే నినాదంతో ఈసారి అమరావతి రైతులు యాత్ర చేయనున్నారు. ఈ మేరకు యాత్ర షెడ్యూల్ ను అమరావతి రైతు పరిరక్షణ సమితి విడుదల చేసింది. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మూడు రాజధానుల నిర్ణయానికి అను కూలంగా నిర్ణయం తీసుకునే డిసెంబర్ 17 నాటికి మూడేళ్ల పూర్తవుతోంది. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ ధరణికోట నుంచి ఎర్రకోట వరకు పేరుతో ఢల్లీవెళ్లి నిరసన తెలుపతామని రైతులు చెబుతున్నారు. డిసెంబర్ 15న 1800 మంది రైతులు ప్రత్యేక రైలులో విజయవాడ నుంచి బయలుదేరి ఢల్లీకి వెళ్లారు. అమరావతికి భూమిలిచ్చిన రైతులు కూలీలతో డిసెంబర్ 17న ఢల్లీలోని జంతర్‌మంతర్లో ధర్నా నిర్వహిస్తామని అమరావతి పరిరక్షణ సమితి కన్వీనర్ ఆరె శివారెడ్డి వెల్లడించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన జగన్ ప్రభుత్వాన్ని ఢల్లీ వేదికగా నిలదీస్తామని ఆయన చెబుతున్నారు. జగన్ ప్రభుత్వానికి తోడ్పాటునిస్తున్న కేంద్రానికి కూడా తమ ఆవేదనను తెలుపుతామన్నారు.అలాగే డిసెంబర్ 18న రైతులంతా బృందాలుగా విడిపోయి ఢల్లీలో వివిధ పార్లేల అధినేతలు ఎంపీలను కలసి అమరావతికి జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తారుమన్నారు. అలాగే డిసెంబర్ 19న రాష్ట్రపతి భవనానలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు. అదేరోజు రాత్రి ఢల్లీ నుంచి రైలులో తిరిగి వస్తామని చెప్పారు. అమరావతిలో నిర్మాణ పనులు పైలోళ్లు చిరించిన కాలపరిమితిపైన సుప్రీంకోర్టు స్టే చిరించిందని ఇతర అంశాలపై కారని శివారెడ్డి గర్జు చేశారు. అయినా మంత్రులు ఎమ్మెల్యేలు ఈరలో విశాఖపట్నం వెళ్లామంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ సోరబ పట్టుపట్టి తెలంగాణ పోలీసులు అరెస్టు చేస్తే అమిమ ప్రధాని మోదీ ఫోన్ చేసి మాట్లాడారు శివారెడ్డి గర్జు చేశారు. మరి రాజధానికి 35 వేల ఎకరాలిచ్చిన తాము అన్యాయానికి గురై రోడ్డున పడితే తాము ప్రధానికి గర్జుకు రాలేదా అని నిలదీశారు. సునీల్ కనుగోలు టీమ్ పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడుకున్నారు. కాంగ్రెస్ నేతలు కొందరు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

పిన్నపాకలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ పై పోలీసుల దాడి హేయమైన చర్య

పినపాక డిసెంబర్ 14 (యదార్థవాది) టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి గారి పిలుపు మేరకు పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొదిశాల రామనాథం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ లో కె.సి.ఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రాత్రి హైదరాబాద్ మాదాపూర్ లోని కాంగ్రెస్ సోషల్ మీడియా వార్ రూమ్, కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కార్యాలయంపై పోలీసులు దాడి చేసి, సీజ్ చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేసిన పినపాక మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఇది ఈ విధంగా కొనసాగితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యర్యంలో అందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా అరెస్టు చేసిన మా నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలబిని శ్రీనివాస్, అక్క లక్ష్మీనారాయణ, పొనగాళోటి చందర్ రావు, చందా వరప్రసాద్, యూలం బుజ్జి బాబు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గజ శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి, డిసెంబర్ 14 (యదార్థవాది) : జిల్లాలోని పొర సరఫరా దుకాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధికారులకు ఆదేశించారు.బుధవారం పెద్దగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రేషన్ దుకాణాలను, నర్సరీని, వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు అందించాల్సిన వస్తువులను, బియ్యాన్ని సకాలంలో అందించాలని ఆమె ఆదేశించారు. పంపిణీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అని అన్నారు. రేషన్ దుకాణాలలో బియ్యాన్ని ఆమె పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పెద్దగూడెం నర్సరీలోని మొక్కలను ఆమె పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా నర్సరీలలో మొక్కలు పెంచాలని ఆమె సూచించారు. అనంతరం వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాల పునర్నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అధికారులకు ఆమె ఆదేశించారు.పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆమె ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట డీఎస్ఓ, సురర్యన్, ఎమ్మార్వో రాజేందర్ గౌడ్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలుషిత మంచి నీటితో ఇద్దరు మృతి

రాజేంద్రనగర్, డిసెంబర్ 14 (యదార్థవాది) : కలుషిత నీటిని తాగి ఇద్దరు మృతి చెందిన ఘటన రాజేంద్రనగర్ మైలార్దేవ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోటుచేసుకుంది. జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్లనే కలుషిత నీరు సరఫరా అయిందని కలుషిత నీరు తాగడం వల్లనే అఫ్రీన్ సుల్తానా, మహ్మద్ ఖైసర్ అనే ఇద్దరికీ వాంతులు విరేచనాలు అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కలుషిత నీటి సరఫరాపై జలమండలి అధికారులు మరింత సమగ్ర విచారణ చేస్తున్నారని సమాచారం.

వనపర్తి మార్కెట్ చైర్మన్ గా రమేష్ గౌడ్

- దేశంలోనే అతిపెద్ద వేరుశెనగ మార్కెట్ వనపర్తి
- ప్రపంచ వ్యాప్తంగా పాలమూరు పల్లీకి డిమాండ్
- చైర్మన్,వైస్ చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

వనపర్తి, డిసెంబర్ 14 (యదార్థవాది) : వనపర్తి లో ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని సభ్యులుగా పనుల బాలకిష్టయ్య, చీర్ల శ్రీనివాసులు, మహ్మద్ అబ్దుల్ లతీఫ్, చివుళ్ల శ్యాం సుందర్ రెడ్డి, నడిమింటి శివశంకర్, ముదావత్ శంకరమ్మ దవకాన సత్యనారాయణ, సబ్బిరెడ్డి యుగంధర్ రెడ్డి, సూగూరు యాదగిరి, గంధం పరంజ్యోతి, సంబు శ్రీనివాసులు, బందారు నందలు పని చేశారని తెలిపారు.దేశంలోనే అతిపెద్ద వేరుశెనగ మార్కెట్ వనపర్తి జిల్లాదనేనని తెలియజేశారు.లక్ష ఎకరాలలో సాగవుతున్న వేరుశెనగ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాలమూరు పల్లీకి డిమాండ్ ఉందని సూచించారు.గత ఎనిమిదేళ్లలో సాగునీటి రాకతో పెరిగిన వేరుశెనగ సాగుతుందని అన్నారు.వర్షాకాలంలో వరి, యాసంగిలో వేరుశెనగ సాగుకు రైతాంగం ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు.ఇటీవలే రూ.44 కోట్లతో నిర్మాణమైన ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా వనపర్తి మార్కెట్ యార్డును ప్రారంభమైందని తెలిపారు.

జాతీయస్థాయి కోకో పోటీలకు.. మోడల్ స్కూల్ విద్యార్థి దివ్య

తొర్రూర్, డిసెంబర్ 14 (యదార్థవాది) : తెలంగాణ రాష్ట్ర కోకో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు హైదరాబాద్ మహానగరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ కోకో టోర్నమెంట్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు తరుపున మండలానికి చెందిన గుర్రలు మోడల్ స్కూల్ లో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న మునుకు దివ్య పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి కాంస్య పతకం పొందడమే కాకుండా కలకత్తాలో ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి కోకో పోటీలకు మునుకు దివ్య ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు తమ స్కూల్ విద్యార్థి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తమను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాదుర్దీన్, ఉపాధ్యాయులు రాజేష్, నికాంబరం,వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

(ఎన్ఒపి)పు అమలు చేస్తున్నట్లు తెలిపారు.సమయానికి చేతన చెల్లింపులు జరిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 రోజులోపే చేతనాల చెల్లింపు శాతం 95.43 శాతంగా ఉందన్నారు. ఇది డిమాండ్ ఆధారిత పథకమని, జీవనోపాధికి ముందుకు వచ్చిన గ్రామీణ ప్రాంతాల్లోని నైపుణ్యం లేని వయోజన కుటుంబాలకు ఏడాదికి కనీసం వంద రోజులు పని కల్పించడం జరుగుతుందని చెప్పారు. వ్యవసాయ కార్యకలాపాలకు సంబంధించి గడ్డి, గులకరాళ్లు, తరిత వ్యవసాయ ఆధారిత పనులకు ఈ పథకం కింద అనుమతి లేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు.

మానవతా విలువలకు ప్రతీక క్రిస్మస్ పండుగ

కానవరం క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

కోరుకొండ, డిసెంబర్ 14 (యదార్థవాది) : ప్రేమతో ఏడైనా జయించవచ్చని యేసుక్రీస్తు జీవితమే ప్రపంచానికి మార్గనిర్దేశకమని యేసు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని తూర్పుగోదావరి జిల్లా వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం రాజానగరం మండలం కానవరం గ్రామంలో ప్రాచీన ప్రార్థన మందిరంలో ఫాస్టర్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ,కరుణ,త్యాగం కలిగి ఉండాలని యేసుక్రీస్తు జీవితం అందరికి బోధ చవేలా చేసిందన్నారు. క్రిస్మస్ పండగ యావత్ ప్రపంచం మొత్తం మీద జరుపుకుంటూ రని, అందరినీ ప్రేమించడం, అందరితోనూ అనందంగా ఉండటం ఈ క్రిస్మస్ పండగ వేడుకల్లో కనిపిస్తుందన్నారు. తన తండ్రి దివంగత నేత జక్కంపూడి రామ్మోహన రావు హయాం నుండి తమ కుటుంబానికి క్రైస్తవ సోదరులతో ఎంతో అనుబంధం ఉండేదని, ప్రతి ఏడాది క్రిస్మస్ పండుగ కోసం మా కుటుంబం అంతా ఎదురుచూడడం జరిగేది అన్నారు. క్రైస్తవ సోదరులకు ఎవరికి ఎటువంటి అవసరం ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చునని హామీ ఇచ్చారు. మీ కుటుంబ సభ్యులలో ఒక్కడిగా తనను భావించాలని మీ కష్ట సమయంలో ఎల్లప్పుడూ తోడుగా ఉంటానన్నారు.

టీయూడబ్ల్యూజే...

మహాసభలు విజయవంతం చేయాలి

ధర్మారం, డిసెంబర్13 (యదార్థవాది) : ధర్మారం మండల కేంద్రంలో సీనియర్ జర్నలిస్టులు దేవి రాజ మల్లయ్య,తన్నీరు రాజేందర్ టీయూడబ్ల్యూజే హెచ్ 143సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించి, గోదావరిఖని ఎన్టిపిసి పక్షణంలోఈనెల19వ తేదీన జరుగు కరీంనగర్ ఉమ్మడి జిల్లా మహాసభకు ప్రతి ఒక్క జర్నలిస్టు హాజర్తై విజయవంతం చేయాలని కోరారు. టీయూడబ్ల్యూజే హెచ్ 143 సభ్యత నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర ఆధ్యక్షులు అల్లం నారాయణ ఆదేశాల మేరకు,ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ టీజిగిరి శ్రీనివాస్ సూచన మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవి రాజ మల్లయ్య సహకారంతో టీయూడబ్ల్యూజే హెచ్ 143 పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తన్నీరు రాజేందరు ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలో ఒకరోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది. ధర్మారం మండల కేంద్రంలో వివిధ దిన పత్రికలు,ఎలక్ట్రానిక్ మీడియాలో 20 మంది జర్నలిస్టులు పనిచేస్తుండగా అత్యధికంగా 14 మంది సభ్యత్వం స్వీకరించారు.ఈ సందర్భంగా సభ్యత్వం స్వీకరించిన జర్నలిస్టు మిత్రులకు తన్నీరు రాజేందర్, దేవి రాజ మల్లయ్య అభినందనల తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఉప్పులంచ దయానందు, రాసూరి రాజిరెడ్డి,గాండ్ల స్వామి, బాలసాని చంద్రమౌళి గౌడ్,బింగంపల్లి రమేష్,ఆనన వేణి రాజకుమార్, ఏడుల్ల ప్రభాకర్,పెద్దాపురం మదన్మోహన్,గుండేటి సత్యయ్య పాల్గొన్నారు.

ఇల్లందులో కలప అక్రమ రవాణా

- రైతుల పేరుతో జరుగుతున్న కమ్మర్యియల్ కలప వ్యాపారం
- మామూళ్ల మత్తులో అటవీ సిబ్బంది

కోరుకొండ, డిసెంబర్ 14 (యదార్థవాది) : ఏజెన్సీ ప్రాంతాల నుంచి కోరుకొండ మండల గ్రామాల మీదుగా కలప అక్రమ కలప రవాణా జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా, అక్రమ వ్యాపారుల ఆధ్వర్యంలో కలప రవాణా స్మగ్లింగ్ సాగుతుంది. రైతు వారి పేరు ఉపయోగించుకుంటూ భారీ స్థాయిలో కమర్షియల్ కలప వ్యాపారాలు చేస్తూ కోట్లాది రూపాయల అర్జిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు ఊకూ మంత్రంగా చూసి చూడనట్లు వదిలేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా యదేచ్ఛగా ఇతర ప్రాంతాలకు సామిల్లులకు తరలిస్తున్నారని సమాచారం. గోకవరం, సూది కొండ ప్యాన్డర్ రేంజ్ పరిధిలోని ఈ ప్రాంతాల నుంచి దొంగ రవాణా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రైతుల పేరుతో దొంగ కాగితాలు సృష్టించి పలు వాహనాలపై వివిధ రకాల జాతులకు చెందిన కలపను దోచుకు పోతున్నారు. వీరికి కొందరు కింద స్థాయి అధికారులు కొమ్ము కాస్తున్నట్టు తెలుస్తుంది, నాలుగు మండలాల సరిహద్దు ప్రాంతమైన ఇందుకూరుపేట గోపాలపురం రామచంద్రం గండి, సీతానగరం, పురుషోత్తపట్నం, తదితర ప్రాంతాల నుంచి అక్రమ కలప సేకరించి రవాణా చేస్తున్నట్లు సమాచారం. విలువైన జాతులకు చెందిన టేకు, ఇరుగుడి సేవ, ఖరీదైన కలపను రవాణా చేస్తూ నిల్వ చేస్తున్నారని వీరికి సిబ్బంది అండదండలు మెండుగా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న, వారిని గుర్తించి, ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయాన్ని రక్షించాలని, ఇంటి దొంగలపై సైతం నిఘా ఏర్పాటు చేసి దుర్వినియోగ చేయాలని, పర్యావరణ పరిరక్షణ సంస్థలు విజ్ఞప్తి చేస్తున్నారు.

పోడు సాగుదారులకు పట్టాలివ్వాలి

సిపిఐ ధర్నాలో హేమంతరావు

ఖమ్మం డిసెంబర్ 14 (యదార్థవాది) పేద,మధ్యతరగతి ప్రజల సమస్యలు తక్షణం పరిష్కరించాలని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నాయని,దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు.భారత కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.ధర్నా నౌక్ నుండి ప్రదర్శనగా బయలుదేరి కలెక్టరేట్ వద్దకు చేరుకొని ధర్నా నిర్వహించారు. అర్హులైన అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని,కొత్త రేషన్ కార్డులు తక్షణం పంపిణీ చేయాలని,రుణమాఫీ అమలు చేయాలని నినాదాలు చేశారు. సి.పి.ఐ నగర కార్యదర్శి ఎస్.కె.జానిమియా అధ్యక్షతన జరిగిన ధర్నాకార్యక్రమంలో హేమంతరావు మాట్లాడుతూ, పీజీపీ, టి.ఆర్.ఎస్.పార్టీలు అధికారంలోకి వచ్చి కనీసంవత్సరాలు గడిచినా క్షేత్రస్థాయి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు.57 సంవత్సరాలు నిండిన వారికి ఫించన్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం అమలు చేయడంలో వైఫల్యం చెందిందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఐచేళ్ళక్రితం రేషన్కార్డులు పంపిణీ చేశాకని ఇంత వరకు తిరిగి రేషన్ కార్డుల వ్యవహారాన్ని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది నూతన కుటుంబాలు ఏర్పడ్డాయని అందరికీ రేషన్ కార్డులు అందిస్తాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అక్షరక్షరా డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు నిర్మించారని, ప్రజల అవసరానికి అనుగుణంగా ఇళ్ళనిర్మాణాలు జరగలేదని విస్తృత స్థాయిలో డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని హేమంతరావు డిమాండ్ చేశారు.పెరిగిన ధరలు,కూలి రేట్లను దృష్టిలో ఉంచుకొని సొంత స్థలాలలో ఇళ్ళనిర్మించుకునే వారికి రూ.10 లక్షలు అందించాలని ఆయన కోరారు.2018 ఎన్నికల సందర్భంగా రుణమాఫీ అమలుకు సంబంధించి ప్రభుత్వం వాగ్దానం చేసింది,కాని అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందింది కక్షణం రుణమాఫీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పట్టణ ప్రాంతాలలో వీధి వ్యాపారులను అడ్డుకుంటున్నారని తక్షణం వీధి వ్యాపారుల అడ్డగింతను నిలుపుదల

గ్రామాలుగా తీర్చిదిద్దాలి

అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

వనపర్తి, డిసెంబర్ 14 (యదార్థవాది) : జిల్లాలోని మునిసిపాలిటీలను అభివృద్ధి చేసేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని, పనులలో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఆశిష్ సంగ్వాన్ అధికారులకు ఆదేశించారు.బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ నుండి వనపర్తి మున్సిపాలిటీ వరకు విర్పాటుచేసిన హరితహారం అవెన్యూ ప్లాంటేషన్ ను ఆయన పరిశీలించారు. కొత్తకోట మున్సిపాలిటీ, కానాయపల్లి, సంతిరెడ్డిపల్లి, ఉదుల బావితాండ, రాజాపేట, వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని హరితహారం మొక్కలను, పారిశుద్ధ్య పనులను, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని గరుడ పుష్కరిని ఆయన తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిధిలోని పుష్కరిని పునరుద్ధరణ పనులను చేగడంతం చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట వనపర్తి, కొత్తకోట మున్సిపల్ కమిషనరు విజక్షి సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, అదనపు డి.ఆర్.డి.ఓ, ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎఫ్.ఏ.లు, సర్పంచులు, వీఆ, ఏఈలు హేమలత, ఏతి ఛాన్సర్, మున్సిపాలిటీ సిబ్బంది, గ్రీన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యడ్ల పాడు మండలం తిమ్మాపురం లో రెండవ రోజు కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు మంత్రి రజిని వివరించారు.

- చిలకబూరిపేట, డిసెంబర్ 14 (యదార్థవాది)

ఢిల్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన కోటపాటి

ఆర్మూర్, డిసెంబర్14 (యదార్థవాది) : భారత రాష్ట్ర సమితి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్ లో BRS పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ను కలసి అభినందనలు తెలిపిన BRS రాష్ట్ర నాయకులు, సౌత్ ఇండియా ఫార్మర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు కోటపాటి నరసింహం నాయుడు, BRS పార్టీ దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొంది రాబోయే రోజుల్లో దేశాన్ని పాలించాల్సిందిగా ఆకాంక్షిస్తున్నట్లు కోటపాటి ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలిపారు. కోటపాటి వెంట దాసరి సందీప్ ఉన్నారు.

అమ్మవారి మందిరాన్ని కూల్చివేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఎంపీ లేఖ

నిజామాబాద్, డిసెంబర్ 14 (యదార్థవాది) : జిల్లా కేంద్రం సుభాష్ నగర్ లోని 'తేనె సాయి' ఆలయ ప్రాంగణంలో అన్నదానానికి ఉపయోగపడే గదులు మరియు అమ్మవారి మందిరాన్ని కూల్చివేయకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి.

చేయాలని హేమంతరావు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సానుకూలత వ్యక్తం కాని పక్షంలో సి.పి.ఐ ఆధ్వర్యంలో ఆదోళనను మరింత ఉధృతం చేస్తామని హేమంతరావు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్, జిల్లా కార్యవర్గసభ్యులు టి.జి. క్లైమెంట్,పోటు కళావతి, మహ్మద్ సలాం,చేకల శ్రీనివాసరావు,బార్పోరేటర్ దామకూరి వెంకటనారాయణ, ఎ.ఐ.వై.ఎఫ్.జిల్లా కార్యదర్శి నానబాలరామకృష్ణ,ఎ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ,జిల్లా సమితి సభ్యులు తాటి నిర్మల, ఎస్.కె.సైదా తదితరులు పాల్గొన్నారు.

కాప్రా, డిసెంబర్14. (యదార్థవాది) దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం భారత రాష్ట్ర సమితి జాతీయ కార్యాలయం వేద పండితుల సమక్షంలో మనంగా బిఆర్ఎస్ పార్టీ పీ ప్రారంభోత్సవం చేశారు. అంతరం రాజ శ్యామల యాగం, శుభ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, చేనల ముక్కం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బండి యాత్రలో పాల్గొన్న కార్పొరేటర్

రాజేంద్రనగర్ డిసెంబర్ 14 (యదార్థవాది) కరీంనగర్ లో బదవ విడత ప్రజా సంగామ యాత్రలో భాగంగా బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ సు కలిసి సన్మానించిన మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి. కార్యక్రమంలో బిజేపి జనార్దన్ తోకల సుధాకర్ రెడ్డి ఎన్ను శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. బండి సంజయ్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు.

ఈనెల 31లోగా నల్లా బకాయిలు చెల్లించండి

డీజీఎం విష్ణువర్ధన్ రావు

బాగ్ అంబర్ పేట్, డిసెంబర్ 14 (యదార్థవాది) ఈనెల 31వ తేదీ లోపు వినియోగదారులు తమ నల్లా బిల్లు బకాయి డబ్బులను చెల్లించాలని అంబర్ పేట్ (అడిక్మెట్) జలమండలి సబ్ డివిజన్-3 డిప్యూటీ జనరల్ మేనేజర్ సిహెచ్ విష్ణువర్ధన్ రావు అన్నారు. బుధవారం 'నిమా న్యూస్' తో ఆయన మాట్లాడుతూ సకాలంలో బిల్లు బకాయిలు చెల్లించే వారికి జలమండలి వన్టీ మాఫీ చేస్తున్నట్లు తెలిపారు. ఉదాహరణకు 70 శాతం బిల్లు తాలూకు అసలు మొత్తం ఒకేసారి చెల్లిస్తే వన్టీ హుర్తిగా మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా కమర్షియల్ కనెక్షన్లకు ఉన్న బిసినెస్లారులు 31 లోపు బకాయిలు చెల్లించని పక్షంలో వారి కనెక్షన్లను తొలగించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని బిసినెస్లారులు సద్వినియోగం చేసుకోవాలని డీజీఎం కోరారు. డీడీ కాలనీలోని సబ్ డివిజన్ కార్యాలయం లోని కౌంటర్ లో బిల్లు బకాయిలు చెల్లించవచ్చని తెలిపారు.

వైయస్సార్ హెల్త్ క్లినిక్ కు శంకుస్థాపన

విశాఖపట్నం డిసెంబర్ 14(యదార్థవాది) ప్రజలందరూ వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి బాడి మంత్రాల నాయుడు పొరవతో మాదురుల మెడికల్ కాలనీలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీపీ విరాయదరజు చెప్పారు. బుధవారం కాలనీలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ 20 లక్షల రూపాయలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే మాదుగుల ప్రభుత్వాసుపత్రి ఆధునీకరణ చేయడంతోపాటు కొత్త భవనాలు కూడా నిర్మించడం జరుగుతుందని, డాక్టర్లు, సిబ్బందిని, నియమించడంతో పాటు కావలసిన అన్ని రకాల మందులు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ నేపథ్యంలో హెల్త్ క్లినిక్ ల ద్వారా వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర కళావతి,ఉప సర్పంచ్ శ్రీనివాసరావు,మహిళ్కరు,సిహెచ్ ఉసిన సహకార సంఘం, అధ్యక్షులు,ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత కోసం పరుగు

• జెండా ఊపి ప్రారంభించిన డా.జెల్లా సత్యనారాయణ

రాజేంద్రనగర్ డిసెంబర్ 14 (యదార్థవాది) 75 వ భారత స్వతంత్ర దినోత్సవ సందర్భాలు జాతీయ క్యాలెట్ కార్స్ ఏర్పాటు చేసి 75 సంవత్సరాలు హుర్తి అయిన సందర్భంగా 25 రాత్రి ఫుట్ టెటాలియన్ కు చెందిన భారత సైనిక అధికారి కల్నల్ కృపన్ సింగ్ భార్యర్ రన్ ఫర్ యానిటీ బక్కత కొరకు పరుగులో భాగంగా కన్యాకుమారి నుండి ఢిల్లీ వరకు చేస్తున్న పరుగు యాత్రను షాద్ నగర్ పట్టణం సోలిహార్ గ్రామం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల డీన్ డా.జెల్లా సత్యనారాయణ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా సి.నరేంధ్ర రెడ్డి ఎన్.సీ.సీ విభాగం లెఫ్టినెంట్ కల్నల్ పిపి భోర కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ శ్రీనివాస్ అడ్మిన్ అధికారి ఆఫ్ 1 (ఏ) ఆర్ అండ్ బీ రిజెనెల్ జాతీయ క్యాడెట్ కార్స్ వ్యవసాయ కళాశాల ఎన్.సి.సి అధికారి కే.చైతన్య 20 ఎన్.సి.సి క్యాంటీన్స్ పరుగు యాత్రకు స్వాగతం పలికారు. డా.జెల్లా సత్యనారాయణ చచ్చ జెండా ఊపి పరుగును ప్రారంభించారు.బక్కత కొరకు పరుగు కాగడా (ఫ్లేమ్) కల్నల్ కృపన్ సింగ్ బర్నార్ కు వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేంధ్ర రెడ్డి అందించారు.

జిల్లా నుండి పిలుపొందిన సివిల్సర్వెంట్ అభ్యర్థులు మరియ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని నినదన తెలిపారు.ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జెజవాడ రమేష్ మాట్లాడుతూ,టిఆర్ఎస్ (బిఆర్ఎస్) ప్రభుత్వం ఎర్పడ్డ దాదాపు పదిసంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవటం టిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థ పాలన కారణమని దుయ్యబట్టారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,ఇందిర్మమ్మలాలు,పోడు భూములు పట్టాలు,రేషన్ కార్డులు,పెంబన్షే మంజూరు చేయాలన్నారు.రాష్ట్రంలో కనీసం సొంత ఇళ్ళు లేని వారు సుమారు 20 లక్షలమందికి పైగా ఉన్నారని జెజవాడ రమేష్ విమర్శించారు.అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు,ఇళ్ళస్థలాలు వెంటనే కేటాయించాలని,భరణి పోర్టల్లో లోసుగుల వలన తమ భూములు నమోదు కాక, సక్రాలంలో రుణమాఫీ అమలు కానందున రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అలాగే బి.సి. బంధు,గిరిజ బంధు ప్రకటించి అమలు చేయాలన్నారు.అర్హులైన పేదలు దరిలీ రేషన్ కార్డుల పంపిణీ చేయాలని,అర్హులై పేద లందరికీ ఆసరా పింఛన్లు మంజూరు చెయ్యాలన్నారు.అలాగే పింఛన్లు ప్రతినెల మొదటి వారంలోనే ఇవ్వాలన్నారు.అనంతరం తహసిల్దార్ కు తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుల్లి కొండలరావు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి చారా మురళీకృష్ణమాచారి శేషగిరిరావు,నిరుపమర్తపల్లి ప్రధాన్ రావు,ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మదుపల్లి లక్ష్మణ్,తలారి రమేష్,శిలువేరు శ్రీనివాసరావు,ఎస్కే కొండ,చెరుకూరు వెంకటేశ్వరరావు,మంగళగిరి రామాంజనేయులు, పుల్లి కామేశ్వరరావు, పుల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మన పట్టణాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఇల్లందు డిసెంబర్14(యదార్థవాది) ఇల్లందు పట్టణాన్ని పాస్టిక్ రహిత,చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజలందరూ ఇల్లందు పురపాలక సంఘానికి సహకరించాలి అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్,మున్సిపల్ వైస్చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు గడిచిన 29 రోజులుగా ఇల్లందు పురపాలకు సంఘం ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.అందులో భాగంగానే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు విసాత్మంగా నాయకులు, అధికారులు పారిశుద్ధ కార్మికులు దుస్తులు ధరించి రహదారాలు, దుకాణాలు,హోటల్ వద్దకు వెళ్లి తడి చెత్తను,పొడి చెత్తను, కాలువలో పడ్డ చెత్తను సేకరిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతున్నారు.అందులో భాగంగానే మరింతగా ప్రజల వద్దకు ఇంకటి మంచి కార్యక్రమం చేరాలని ప్రజలకు మరింత అవగాహన పెంచేందుకు స్వయంగా ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పారిశుద్ధ కార్మికుల దుస్తులు ధరించి రోడ్ల పైన పడ్డ ప్లాస్టిక్ కాగితాలను టీ కప్పులను సేకరించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సాకారంతోనే ఇల్లందు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచగలుగుతామని తెలిపారు.పారిశుద్ధ్యనికి తీసుకున్న నిర్ణయాలకు ప్రజలు సహకరించాలని కోరారు. నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు.పట్టణ ప్రజలను తడి చెత్త,పొడి చెత్త వేరు చేయాలని చేసిన చెత్తను మున్సిపల్ వాహనంలోనే వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లరావు,కమిషనర్ అంకు పోచలి,ఎమార్వో కృష్ణవేణి,సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు,ఇల్లందు మున్సిపాలిటీ రచ్చ రామకృష్ణము న్సిపల్ కౌన్సిలర్లు వాంకుడోత్ తార,కటకం పద్మావతి,జెకె శ్రీనివాస్,గిన్నారపు రజిత,సయ్యద్ ఆజాం,వారా రవి,జంకెపాక సతీష్ కుమార్,ఎఆర్ శంకర్, మున్సిపల్ జూనియర్ జనిస్టెంట్లు, మున్సిపల్ సిబ్బంది మెప్పా సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకల అరెస్టులు

బిఆర్ఎస్ ప్రభుత్వ పతనం తప్పదు

పాలకుర్తి డిసెంబర్ 14 (యదార్థవాది) తెలంగాణ కాంగ్రెస్ స్టూడెంట్, సోషల్ మీడియా వార్ రూమ్, కాంగ్రెస్ హ్యూమన్ రైట్స్ సెల్ కార్యాలయం పై పోలీసుల దాడి,సీజ్ చేయడం పట్ల నిరసనగా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ హౌస్నెల్ దర్నా నిర్వహించారు. రాస్తారోకోలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు అనంతరం మండల యూత్ అధ్యక్షులు మాదారు హరీష్ యూత్ నాయకులు బైరు భాధవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాథమిక హక్కుల లో పౌరులకు భావ ప్రకటన స్వేచ్ఛను ప్రసాదించింది. ప్రతి పౌరుడు తన భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించవచ్చు. మాటలు, రచనలు, ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా తన అభిప్రాయాన్ని తెలియ జేయవచ్చు. తన భావాలే కాకుండా ఇతరుల భావాలను కూడా వ్యక్తీకరించే స్వేచ్ఛ ఉంటుంది సోషల్ మీడియా ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి మీద ప్రజలకు తెలియజేస్తూ ప్రశ్నిస్తుంటే బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అరెస్టుల ద్వారా అణిచివేస్తుంటే రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిరంతరాయంగా హెచ్చరించారు. అలాగే అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, ఎస్టినల్ మండల అధ్యక్షుడు లాపట్ల భాస్కర్ నాయక్,సోషల్ మీడియా నాయకులు కొండ శ్రీను,గీరటి చంద్రయ్య, సోమ శ్రీకాంత్, బత్తిని అశోక్,గట్టు బాబు,కమ్మగాని జాదవ్ కుమార్, ఉప సర్పంచ్ బొడ మహేందర్, హాశీరం,గణేష్, మున్సు అనిల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిధులు సక్రమంగా వినియోగించాలి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్

మేడ్చల్ కలెక్టరేట్ డిసెంబర్ 14 (యదార్థవాది) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను చేగవంతం చేయాలని ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులను మండలాల వారీగా నియమించినట్లు జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్యతో కలిసి అభివృద్ధి నిధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ జిల్లాలో 15 మండలాలు ఉండగా మండలానికి జిల్లా స్థాయి అధికారులను ఒక్కో మండలానికి ఒక్కొక్కరిని ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన మండలంలో జరుగుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నిధులకు సంబంధించి ఎప్పటికప్పుడు పరిశీలించాలని కలెక్టర్ సమావేశంలో అధికారులకు సూచించారు. ప్రత్యేక అధికారులు వారి మండలాల్లో ఒప్పటి వరకు ఎన్ని పనులు మంజూరయ్యాయి.? ఎన్ని పనులు ఏ స్థాయిలో ఉన్నాయి? అనే వివరాలను తెలుసుకొని వాటిని చేగంతం చేసి హుర్తి రోజూలిచింగా కలెక్టర్ హరీశ్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీవో) మాచాన్నాపు, జిల్లా స్థాయి అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి (ఎంపీడీవో) అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముసినిమిల్లి కాలువకు నిధులు మంజూరు

28 లక్షలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే

గోకవరం డిసెంబర్ 14 (యదార్థవాది) మండలంలోని కృష్ణుని పాలెం గ్రామ పంచాయతీ పరిధి రాచన్నపాలెం గ్రామ సమీపంలో మసనబిమిల్లి కెనాల్ వంతెన నిర్మాణానికి సిఎస్ఆర్ నిధుల నుండి జగంపేట నియోజకవర్గం తూనగుపల్లి జోన్లుల చంటిబాబు కృషితో సుమారు 28 లక్షల రూపాయలు మంజూరు చేయించి వంతెన నిర్మాణానికి ఎనర్జీ కృషి చేసి రైతులు పాలిట అశాజ్యోతిగా నిలవాలని అన్నారు. బుధవారం ముసనబిమిల్లి కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికేజ. ఎంపీపీ సుంకర శ్రీమల్లి పీరబాబు. గోకవరం సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు, గ్రామ పంచాయతీ సర్పంచ్ రౌతు అదిలక్ష్మి,జోగేశ్వరరావు, ఎంపీటీలు కే.వి ఎస్ ఎస్ మూర్తి,ముసనబిమిల్లి కాలువ పైచంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుంకర శ్రీమల్లి పీరబాబు మాట్లాడుతూ ఈ వంతెన రావడానికి రైతులను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే చంటిబాబు ఎంతో కృషి చేసి నిధులు తీసుకురావడం జరిగింది, కృష్ణుని పాలెం గ్రామ పంచాయతీ పరిధి రైతులు ప్రజలు అందరూ ఎమ్మెల్యే చంటిబాబుకి కృతజ్ఞతలు తెలిపాలని అన్నారు. ముసనబిమిల్లి కెనాల్ వంతెన నిర్మాణం 2023 జనవరి నెలాఖరిలో పూర్తి చేయడం జరుగుతుందని ముసినిమిల్లి కెనాల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి సహకారం

రాజేంద్రనగర్ డిసెంబర్ 14 (యదార్థవాది) బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ హిమాయతు నగర్ కంటన్మెంట్ కార్పొరేటర్ చేగూరి రాజు ఆధ్వర్యంలో గొంగడి సంస్థ వారి సహకారంతో హిమాయత్ సాగర్ ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు కుర్చీలు అలాగే విద్యార్థులకు బుక్కులు స్టేషనరీ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్ గౌరీశంకర్ అంజాగం సురేష్ పరమేష్ నాగరాజు చేగరి కుమార్ యాదగిరి జి.రాజు కిరిటీ రాజ శేఖర్ హెచ్.రాజు శ్రీనాథ్ మహేష్, శ్రీకాంత్ ప్రవీణ్ గౌడ్ గణేష్ యాదవ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ ఉపాధ్యాయురాలు ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

బీసీల లెక్క తేలితేనే... రావాల్సిన హక్కులు సంక్రమిస్తాయి

నర్సింపాల పేట డిసెంబర్ 14 (యదార్థవాది) బీసీల లెక్క తేలితేనే బీసీ కులాలకు రావాల్సిన హక్కులు సంక్రమిస్తాయి అని ప్రాయిబ్బు సామాజిక వేత్త పరికేపండ్ల అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండల పర్యతాల సంఘం ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా బీసీల కుల గణన చేయాలని కోటి ఉత్తరాల ఉద్యమ కార్యక్రమం చేపట్టాలని ఆయన తెలిపారు. బీసీ లందరూ బక్కంగా ఉండి సినాధాన్ని బలంగా వినిపిస్తూ ఆకాంక్షలను నేర్చుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పర్యతాల సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్, జగదీశ్వర్, వెన్నం రాజు, కూరపాటి శ్రీను, కొండబత్తిని రవి, అనుసూర్య, మేకల మంజూల, ధనలక్ష్మి, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించి కేఓసి డ్రైవర్లు

ఇల్లందు డిసెంబర్ 14 (యదార్థవాది) సింగరేణి ఇల్లందులో ని కేఓసి లో గత నాలుగు సంవత్సరాలుగా పెరగని జీతాల కారణంగా ఇబ్బంది పడుతున్న కేఓసి డ్రైవర్ల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళగా ఆమె అధికారులతో,టిబిజికేఎస్ యూనియన్ నాయకులతో, ఓనర్తో చర్చించి డ్రైవర్ జీతాలను నెలకు రూ.2500 పెంచలం జరిగిందని వారు సంతోషం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా డ్రైవర్ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న కేఓసి పీఓ ప్రసాద్,సీస్టీ అధికారి రాజు, టిబిజికెఎస్ నాయకులు రాజు,జస్టింలో పీట్ సెక్రటరీ హరిసింగ్ కు ధన్యవాదాలు తెలిపారు.అలాగే టిబిజికెఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు ఎస్.రంగనాథ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్ ని కలిసి ఆమెను మనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన డ్రైవర్లు కు దళిత బంధు, గృహనిర్మాణం కోసం రరకాస్తు చేసుకోవాలని తెలిపారు.వారి అర్హతను బట్టి జీతాంచరం జరుగుతుందని అమె తెలిపారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్లు హ్యర్థశత,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జలమండలి నిర్లక్ష్యానికి ఇద్దరు బలి

మృతిచెందిన వారికి తక్షణమే ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి

రాజేంద్రనగర్ డిసెంబర్ 14 (యదార్థవాది) జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్లనే కలుషిత నీరు సరఫరా అవుతున్నాయని మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. కలిసి తినేరు తాగి ఇద్దరు మృతి చెందగా ఇంకో పది మంది అసుపత్రిలో రికిత్స పొందుతున్నారని సమాచారాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ మృతిచెందిన కుటుంబాలను పరామర్శించారు.జరిగిన సంఘటన గురించి జలమండలి సీనరేజ్,అధికారులతో చర్చించి తక్షణమే సీటిని ఆపివేసి ట్యాబుకు పంపి పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మృతిచెందిన కుటుంబాలకు తక్షణమే ఎక్స్గ్రేషియ ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు మజార్ సుధాకర్ రెడ్డి కుర్మయ్య సాబేర్ స్థానిక వాసులు తదితరులు ఉన్నారు.

బనగానపల్లె, డిసెంబర్ 14 (యదార్థవాది) : కోయిలకుంట్ల పట్టణంలోని ఎస్సార్ టీస్ జగనన్న కాలనీలో ప్రజలకు నీటి సమస్య తెలుసుకున్న కాంట్రాక్టర్ చిక్కపల్లి ప్రసాద్ రెడ్డి, విషయాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో ఆర్డబ్ల్యూఎస్ స్కీం కింద రెండు మోటర్లను వేయించి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడంతో, ఎస్సార్ టీస్ జగనన్న కాలనీ వాసులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కి,కాంట్రాక్టర్ చిక్కపల్లి ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ సదస్సు

చిత్రాపట్టం, డిసెంబర్ 14 (యదార్థవాది) : అనకాపల్లి జిల్లా భీమవరంగుల మండలం కస్సా జగన్నాథపురం గ్రామంలో బుధవారం ఉదయం రోడవరం పుష్పల ఏజెన్సీ హెచ్ పి గ్యాస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ఉజ్వల ఉచిత గ్యాస్ లబ్ధిదారులకు, గ్రామ ప్రజలకు సలహాలు సూచనలు అందించే లక్ష్యంతో అవగాహన సదస్సు నిర్వహించారు. సంబంధిత గ్యాస్ ని ఎలా వాడాలి జరిగే పరిణామాలు ఎలా ఎదుర్కోవాలి వంటి వాటిపై చర్చించారు. ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పేరలలో సుమారు ఐదు కోట్ల మందికి ఇచ్చారని తెలిపారు. రెగ్యులేటర్ ఐదు సంవత్సరాలకు ఒకసారి మార్చుకోవాలని సూచించారు. మరియు నాసి రకమైన రెగ్యులేటర్ పైపులను వాడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కె.జె రమణ బాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల కనెక్షన్ ఇంతవరకు ఏ గ్యాస్ కనెక్షన్ లేని వారు అర్హులై ఉంటే గ్యాస్ కనెక్షన్కి దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పుష్పల ఏజెన్సీ విజయబాబు సర్పంచ్ జామ రమణబాబు,ఆదారి కన్నారావు దెలివరీ బాయ్, సరగడం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

కడవెండిలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

జనగామ జిల్లా

దేవరపుల, డిసెంబర్ 14 (యదార్థవాది) : దేవరపుల మండలం కడవెండి గ్రామంలో పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మండలిసీటి సరవరా శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవల నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రులలో దవ్వుల వెచ్చించి చికిత్స చేసుకోగ అయిన ఖర్చులకు సహాయంగా సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేయించిన చెక్కులను లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి అందజేశారు. లబ్ధి దారులు సుగిరెల అంజయ్యకు రూ.55000/, నక్క రేణుక కొమరయ్య రూ.20000/-ల చెక్కులు అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోరిరెడ్డి బెజ్జేల రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెళ్లి మహేష్, ఉప సర్పంచ్ కాపుబోయిన నాగేష్, దుబ్బుక రత్నాకర్ రెడ్డి,పిఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేశ్, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, మునగాల లక్ష్మీనారాయణ, దోంటిక మహేష్, రఫీల్ రెడ్డి, సూలుగూరి మహేష్, పెద్ది ఎల్లేష్, సుడిగల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు మండల ముదిరాజ్ కన్వీనర్ గా ఈసరి

షాద్ నగర్, డిసెంబర్ 14 (యదార్థవాది) : షాద్ నగర్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు అంచ రాములు ఆధ్వర్యంలో కొందుర్గు మండలంలో ముదిరాజ్ మహాసభల నూతన కమిటీల ఎన్నిక నిర్వహించారు. కొందుర్గు ముదిరాజ్ మహాసభ కన్వీనర్గా ఈసరి సత్యనారాయణ ముదిరాజుని నియమించారు. యువత కార్యవర్గాన్ని తాలూకా యువత అధ్యక్షులు మంగ మధు ముదిరాజ్ కన్వీనర్ గా గుండి నరేందర్ ముదిరాజ్ కొ - కన్వీనర్ గా పసుపుల దామోదర్ ముదిరాజ్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీటీలు అర్హికంగా, రాజకీయంగా, ఎదగాలని అన్నారు. ఉపాధి అభివృద్ధికి అంతా కోసం కృషి చేయాలని నియమితులైన వారికి షాద్ నగర్ నియోజకవర్గ ముదిరాజుల అధ్యక్షులు అంచ రాములు సూచించారు.

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు జిల్లా ఆసుపత్రి అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వివిధ రకాల వైద్య సేవలు త్వరిత గతిన రోగులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వసవర్తి మెడికల్ కళాశాలలో వైద్యులు కొరత ఉన్నదని జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలకు జిల్లాలో నార్మల్ డెలివరీల సంఖ్య పెరిగినట్లు ఆయన తెలిపారు.రైతులు బ్యాంక్ రుణాలను, రైతు వేదికలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మహిళా సంఘాలకు రుణాలు సకాలంలో అందజేయాలని రైతు వేదికల ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. వ్యవసాయ అధికారులు గ్రామీణ ప్రాంతాలలో పరిశీలించి, వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని ఆయన తెలిపారు. రైతు భీమా పథకం క్రింద 2022-23 సంవత్సరానికి 119 మంది రైతులు మరణించగా, (106) మంది రైతులకు 5 లక్షల రూపాయల చొప్పున 5 కోట్ల 30 లక్షలు రూపాయలు వారి నామిని ఖాతాలోకి జమ చేయుట జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఆయిల్ పామ్ తోటలను ప్రోత్సహిస్తున్న ట్లు వెల్లడించారు. 10,420.98 ఎకరాలు లక్ష్యం పుండగా, 5,516.66 ఎకరాలు హార్టి చేయుటం జరిగిందని ఆయన తెలిపారు. 2 వేల మంది రైతులకు కూరగాయల విత్తనాలు అందజేయుట జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నామన్ గౌడ్, జెడ్పి సీఈవో వెంకట్ రెడ్డి. డి.ఎం.హెచ్.ఓ.డాక్టర్ రవిశంకర్, సూపరిం టెండెంట్ డాక్టర్ రాజ్ కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, డిసిఓ క్రాంతి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్, ఎల్ డీఎం అమూల్ మహర్, జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థికి గోల్డ్ మెడల్

పాలకుర్తి, డిసెంబర్ 14 (యదార్థవాది) : జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన వున్న విష్ణువర్ధన్ రెడ్డి 2020-21 బాసర త్రిబుల్ ఐటీ టీఐకే (ఆసీఈ) లో అత్యధిక మార్కులు సాధించి గోల్డ్ మెడల్ అందుకున్నాడు. సద్గురు సేవా ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ నిత్య నిర్మలానంద డాక్టర్ సెలబోజీ చంద్రమౌళి సద్గురువు మల్లంపల్లి గ్రామంలో సత్ సంఘ మందిరంలో కూర్మ విష్ణువర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. సద్గురు డాక్టర్ సెలఓజీ చంద్రమౌళి మాట్లాడుతూ" వున్న రేణుక రఘుపాలో రెడ్డి దంపతుల కుమారు ని చదువు విషయమై శ్రద్ధ వహించడంతో విష్ణువర్ధన్ రెడ్డి కష్టపడి త్రిబుల్ ఐటీ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించి తల్లిదండ్రులకు తను పుట్టిన ఊరికి పన్నెత్తి ద్వారనార్లు.విష్ణువర్ధన్ రెడ్డి భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలను అందుకొని దేశం గర్వపడేలా దేన్పెడు మాత చంద్రకళ హేమంతా దేవి ఆశీర్వదించారు. విష్ణువర్ధన్ రెడ్డిని అభినందిస్తూ తీసుకొని మల్లంపల్లి గ్రామ విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు ఉన్న ఊరికి పేరు తేవాలని అన్నారు, ఈ సన్మాన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి గిరగాని హేమలత కుమారస్వామి ఎక్స్ ఎంపీటీసీ తాళ్లపల్లి సైదులు టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పోశాల వెంకన్న, రామ, శ్రీరామగిరి దామోదర్ ధనమ్మ మాదిశెట్టి రమేష్ వనంత, గట్టెట వెంకన్న ఉమా మాశెట్టి వెంకటరమణ అక్కిరెడ్డి శ్రీను గ్రామ పెద్దలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో భూమన

తిరుపతి, డిసెంబర్ 14 (యదార్థవాది) : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం 33వవార్డు అశోక్ నగర్లో ఆసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి ప్రారంభించారు, అనంతరం ఆయన ఐటీ ఇంటీటీ వెళ్లి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలు, స్థానిక అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక ప్రజల వినతులను స్వీకరిస్తూ అప్పటికప్పుడు అధికారులతో పరిష్కార దిశగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మే ల్యే భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభేధాల మేరకు తిరుపతి నియోజకవర్గం లో గడప గడప కు కార్యక్రమం నిర్వహిస్తు న్నామని ఆయన అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి తీసుకురాలేదు వంటి ప్రజా రంజక మైన సాపా సో పేత నిర్ణ యాలు తీసుకుంటూ ప్రజలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చు కుంటూ వస్తున్నా మన్నారు. రాబోయే జనవరి నెల నుండి పించన రూ.2750 ఇస్తున్నట్లు తెలిపారు. మరి మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, స్థానిక కార్పొరేటర్ దూది కుమార్, వార్డు అధ్యక్షులు మద్దాలి శేఖర్ రాయల్, దూది శివ, నందగోపాల్, పద్మజ,లక్ష్మీ వెంకటేష్, శివాని రాజశేఖర్,గోవింద్ రెడ్డి, రాధ, సుభాష్, వార్డుల కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ గోవింద రాజస్వామి..

బంగారు తాపడం పనుల వేగం పెంచాలి

అధికారులకు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం ఆదేశం

తిరుపతి, డిసెంబర్ 14 (యదార్థవాది) : శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులు వేగవంతం చేయాలని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఆయన ఎఫ్ఎ సిఎ ఓ బాలాజి, సిఈ నాగేశ్వరావు తో కలిసి జ్యువెలరీ విభాగాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బంగారు తాపడానికి సంబంధించి జరుగుతున్న పనులను పరిశీలించారు. 50 మంది సన్నద్ధకారులు బంగారు తాపడం పనులు చేస్తున్నట్లు అధికారులు జేఈవో కు వివరించారు. సన్నద్ధకారులకు అవసరమైన వర్క్ షాప్ లను మరిన్ని ఏర్పాటు చేయాలని జేఈవో ఈ సందర్భంగా సిఈని ఆదేశించారు. ఇక్కడ ఉన్న కార్యాలయ గదిని మరోచోటికి మార్చి అ న్నలలో కూడా వర్క్ షాప్ ఏర్పాటు చేయాలన్నారు. మొత్తం ఐదు వర్క్ షాప్లు ఏర్పాటు చేయడం ద్వారా పనుల వేగం పెంచవచ్చునని జేఈవో చెప్పారు. వివిధ దశల్లో జరుగుతున్న బంగారు తాపడం పనులను ఆయన పరిశీలించి, ఈ పనుల్లో నిమగ్నమైన వారితో మాట్లాడారు. బంగారు తాపడం పనులను భక్తిశ్రద్ధలతో చేయాలని జేఈవో వారికి సూచించారు. అనంతరం పాత హుండీ ఆఫీస్లో భాగీగా ఉన్న గదులను పరిశీలించారు. వీటికి అవసరమైన మరమత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలని ఈ సందర్భంగా జేఈవో సీఈని ఆదేశించారు. గదుల్లో అవసరంలేని మెటీరియల్ ను తొలగించి ఇక్కడ తయారైన పరికరాలను క్రమ పద్ధతిలో ఉంచుకోవడానికి స్టోర్ రూము త్వరగా ఏర్పాటు చేయాల న్నారు. రాగి,ఇత్తడి సామగ్రి పరికరాలు ఉంచే గదిని జేఈవో పరిశీలించారు. ఇక్కడ ఉన్న అవసరమైన వస్తువులను , ఆరు బయట ఉన్న వాటర్ వర్క్స్, విద్యుత్ విభాగాలకు సంబంధించిన ఉపయోగం లేని వస్తువులను వెంటనే బయటకు పంపాలని చెప్పారు. అనంతరం జేఈవో వీరబ్రహ్మం పంచలోహ విగ్రహాల తయారీ విభాగాన్ని పరిశీలించారు. ఈ విభాగం గది మరింత విశాలంగా ఉండే గాలి వెలుతురు బాగా వచ్చేలా మార్పులు చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ఈ వేణుగోపాల్, ఏఈఓ సుబ్బారాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైల్వే సమస్యలపై చర్చలకు ఎంపీని ఆహ్వానించిన కేంద్రమంత్రి

తిరుపతి, డిసెంబర్ 14 (యదార్థవాది) : తిరుపతి వెస్ట్ రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే బ్రాకెట్ దక్షిణం వైపున ఉన్న యాక్సెస్ రోడ్డు ఇరుకవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వెస్ట్ రైల్వే స్టేషన్, ఎల్పీ నగర్, ఎన్వీ నగర్, మురిరెడ్డి నగర్, గాయత్రి నగర్ సమీపంలో నివసిస్తున్నవారు ఇబ్బంది పడుతున్నారు. అంతే కాదు రైల్వే క్వార్టర్లలో నివసిస్తున్న రైల్వే ఉద్యోగులు ప్రత్యామ్నాయ అప్రోచ్ రోడ్డు లేకపోవడంతో తారకరామ స్టేడియం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు, ఎస్పీ ఆర్డ్స్ కళాశాల, ఎస్పీ ఇంజినీరింగ్ కళాశాల, ఎస్పీ యూనివర్సిటీ, ఎస్పీ వెటర్నరీ కళాశాల, ఎస్పీ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మౌఖిక సదుపాయాలతో కూడిన రహదారి అభివృద్ధి కోసం పశ్చిమ రైల్వే స్టేషన్కు ఉత్తరం వైపు రోడ్డు నిర్మాణం చేయాలని గతంలో పలుమార్లు రైల్వే అధికారులతో చర్చించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దాంతో బుధవారం ఎంపీ గురుమూర్తి ఈ సమస్యపై పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తగా అందుకు కేంద్ర రైల్వే శాఖా మాత్యులు అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ, తన కార్యాలయంలో కలిసి సమస్య గూర్చి వివరించాలని ఎంపీని కోరారు, రైల్వే అధికారుల సుండి పూర్తి సహకారం తెలుసుకొని ఈ సమస్యని పరిష్కరిస్తామని ఆయన సమాధానమిచ్చారు. దాంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అవగాహన కల్పించనున్నట్లు వివరించారు.డిసెంబర్ 15న ఇంధన పొదుపు పై ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను, స్వయం సహాయక బృందం మహిళలతో అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో విద్యుత్ పొదుపులో సాంత ఆవిష్కరణ పై సెమినార్ కార్యక్రమం 17న, 18సం.ఏళ్లలోపు విద్యార్థులకు వ్యాసరచన, చక్రుత్వ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమిద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పొట్టికాహారం పంపిణీ

చిత్రాపట్టం, డిసెంబర్14 (యదార్థవాది) : అనంతగిరి మండలంలో స్థానిక సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎగుబడి వెంకయ్య పాలెం శివలింగాపురం పులిమురూడ బి సువురం గ్రామాలలో బైబిల్ కల్చర్ ఆమెరికా వారి ఆర్థిక సహాయంతో 380మంది గిరి విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, వేరుశెనగ చెక్కలుబిస్కెట్లు, బుధవారం పంపిణీ చేశారు. అనంతరం సమిదా సంస్థ కార్యదర్శి వీరభద్రరావు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పొష్టికాహారం ప్రాముఖ్యత పిల్లల ఎదురుకల సీజనల్ వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి విషయాలపై పిల్లలకు అవగాహన కల్పించి తగు సూచనలు ఇచ్చామన్నారు. మారుమూల గిరిజన గ్రామంలో దిబ్బలో వెనుకబడిన పిల్లల కొరకు 26 ఆశ కిరణ్ విద్యా కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 1200 మందికి విద్యాభివృద్ధి కి సమిద సంస్థ కృషి చేయనుందదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంస్థ సిబ్బంది బుర్రలూ సింహాద్రి,కృష్ణ దేవుడు అమ్మ అప్పారావు, కాసుబమ్మ పలువురు పాల్గొన్నారు.

గంగుల చిత్రపటానికి పాలాభిషేకం

కరీంనగర్ రూరల్, డిసెంబర్14 (యదార్థవాది) : కరీంనగర్ రూరల్ మండలం దుర్గెడ్ గ్రామం నుండి గుంటూరుపల్లి గ్రామం వరకు రోడ్డు మార్గం అభివృద్ధి కోసం 1,86,33000 రూపాయల నిధులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసికెర్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్కి చిత్ర పటాలకు దుర్గెడ్ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావులు మాట్లాడుతూ రోడ్డ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన కెసికెర్కు, కరీంనగర్ గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకుపోతున్న గంగుల కమలాకర్కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.టి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, కెసిఆర్ పాలన ద్వారా ప్రజలు సంతోషంగా ఉంటున్నారని,ఎన్నడూ లేని విధంగా రాష్ట్రం ముందుకు దూసుకు పోతుందన్నారు. గ్రామాలు అభివృద్ధి అయితేనే రాష్ట్రం ప్రగతి పథంలో వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీరాంమోజు తిరుపతి, కరీంనగర్ రూరల్ యూత్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య, నాయకులు రాజుకమల్, పూదరి మహేష్ గౌడ్, నేరెళ్ల మహేష్, తిరుపతి, కిట్టు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

తిరుపతి, డిసెంబర్ 14 (యదార్థవాది) : తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నారు సూరుబమ్మ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం బుధవారం స్థానిక 22వ డివిజన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికార పార్టీపట్ల ప్రజలు పడుతున్న అనేక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజల వద్దకు వెళ్లి తమ పార్టీతరఫున ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్వర్టర్ ఇంచార్జి సూర సుధాకర్ రెడ్డి,యూనిట్ ఇంచార్జి చినబాబు,(డగర పార్టీ అధ్యక్షులు) నగరపార్టీ ప్రధానకార్యదర్శి మహేష్ యాదవ్, 22 ప్రెసిడెంట్ రామచంద్ర రెడ్డి, జనరల్ సెక్రెటరీ బాల, బూత్ ఇంచార్జెస్ దానియల్, ఆనంద్ గౌడ్, నాగేంద్ర, రెడ్డెమ్మ, భారతి, రామ కృష్ణ, సూర్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం

తిరుమల, డిసెంబర్ 14 (యదార్థవాది) : అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన ఎం.కుమార్ రెడ్డి టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు బుధవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. టిటిడి పరిపాలన భవనంలో జేఈఓ వీరబ్రహ్మంకు ఈ మేరకు చెక్కును అందజేశారు.

జి.ఎర్రంపాలెంలో ఇదేం కర్మ రా ఈ జగన్ పాలనలో

కోరుకొండ, డిసెంబర్ 14 (యదార్థవాది) : రాజానగరం మండలం జి యర్రంపాలెంగ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చిన ఇదేం ఖర్మ రా మన రాష్ట్రానికి అనే కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలలో ప్రతికేక్కరూ ఈ జగన్ పాలనచూసి ఈ ప్రభుత్వంలో అనేక సమస్యలకు గురైన వారు ప్రతి ఒక్కరు ఇదేం ఖర్మ రా-ఈ జగన్ పాలనకాని బాధపడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లిన ప్రభుత్వంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నారు.గంగిశెట్టి చంటి బాబు, ఉప్పంపాటి వి.వి.సత్యనారాయణ రాజు వర్మ కొల్లూరి రత్నం, బైరెడ్డి బోసయ్య, రాంబాబు, పొన్నాడ గౌరీ శంకర, నేమూరి రవి, బోణ్ణపు ఆనంద్ ,కొండా సుబ్బారావు చిట్టిప్రోలు పద్మరాజు గుర్రం రాజారావు ఉప్పంపాటి రాంబాబు రాజు దేవన నరసింహారావు గుత్తుల అదినారాయణ, పద్మిరెడ్డి రాంబాబు, సంగీత సత్యనారాయణ తదితరులు, ఆ గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

విశాఖపట్నం, డిసెంబర్ 14 (యదార్థవాది) : మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా వార్డ్ డెవలప్మెంట్ ప్లాన్ రూపొందింది ప్రజలకు మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టారని, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నేడ్ క్యాప్ వైస్మన్ కేకే రాజు అన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 57వ వార్డు పరిధి ధర్మానగర్ వద్ద కోటి 50లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ 48వ కొండ ప్రాంతంలో కోటి యాభై లక్షల వ్యయంతో చేపట్టనున్న సామాజిక భవన నిర్మాణంతో పాటు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ విద్యా, వైద్యం ఉపాధి పై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి,ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా వార్డు డెవలప్మెంట్ ప్లాన్ రూపొందించిని ఆ దిశగా అభివృద్ధి పనులు వేగవంతం చేశారని అన్నారు.

ఢిల్లీకి అమరావతి రైతులు

అమరావతి, డిసెంబర్ 14 (యదార్థవాది) :ఏపీ రాజధానిగా అమరావతిని ఉంచాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే రెండు సార్లు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు అమరావతి నుంచి అరసవెల్లి వరకు పాదయాత్ర చేసిన రైతులు ఈనెల 17,18,19 తేదీల్లో ఢిల్లీ వేదికగా తమగళం విప్పనున్నారు, ఈ క్రమంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అమరావతి జేఏసీ నేతలు ప్రకటించారు. దాదాపు 1800 మంది రైతులతో ధరణికోట నుంచి ఎర్రకోట వరకు ప్రత్యేక రైలులో ఢిల్లీకి వెళ్లనట్లు తెలిపారు. మూడు రాజధానుల ప్రకటన అసెంబ్లీలో వేసినప్పటి నుంచి పోరాటం చేస్తున్న రైతులు ఈ మూడేళ్లు అవుతున్నా అమరావతి ఊసే లేదని ఈ సందర్భంగా ధరణికోట నుంచి ఎర్రకోట వరకు యాత్ర చేపట్టాలని నిర్ణయించుకున్నారు. అమరావతే ఏకైక రాజధాని అని హైకోర్టు చెప్పినా, ప్రభుత్వంలో చిత్తశుద్ధి లేదని రైతులు విమర్శించారు.మర్రిల అలెగ్జిస్టు స్పందించిన ప్రధానిస్వయంగా శంకుస్థాపన చేసిన అమరావతిపై ఎందుకు దృష్టిపెట్టలేదని అడిగారు.ప్రధాని మద్దతుతోనే వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల నాటకం ఆడుతుందని నిప్పులు చెరిగారు.

సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా జగన్ పాలన

విశాఖ, డిసెంబర్ 14, (యదార్థవాది) : సంక్షేమం మరియు అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పని చేస్తున్నారు అని నగర మేయర్ గోల గాని హరి వెంకట కుమారి అన్నారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం లోని జీవీఎంసీ 48వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అమి మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఇందులో భాగంగానే వార్డుకు 1.5కోట్లు, నవివాలయాలకు 20లక్షలు, నియోజక వర్గానికి 2 కోట్లు మంజూరు చేసారని తెలిపారు. వీటిని మౌలిక వసతులు, అభివృద్ధికోసం వెచ్చిస్తున్నామన్నారు, అభివృద్ధే ధ్యేయంగా జగన్ పాటుపడుతున్నారు అని అన్నారు.

యువశక్తి పోస్టరు ఆవిష్కరణ

విశాఖపట్నం, డిసెంబర్ 14 (యదార్థవాది) : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ నియోజకవర్గం పాంకుపేట మండలంలో జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అరకు పార్లమెంట్ ఇన్చార్జి డాక్టర్ గంగులయ్య పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి గంగులయ్య మాట్లాడుతూ రణస్థలంలో జరిగే యువశక్తి ప్రోగ్రాంను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మాదాల శ్రీరాములు, సాయిబాబా కోటేశ్వరరావు, రామదాసు రామకృష్ణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి వాగుకు..

కొత్త గేట్లను ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి
- సర్పంచ్ వెంకటేశ్వర్లు

సర్పింహులపేట, డిసెంబర్ 14 (యదార్థవాది) : కొమ్ములవంచ గ్రామ సర్పంచ్ దారోజ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం గ్రామంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్నఆఖి వాగుకి 1964లో ఆనకట్ట నిర్మాణం జరిగిందని, అప్పుడు వేసినగేట్లు తుప్పు పట్టి పోవడంతో నీరంతా వృధాగా పోతుండడంతో రైతులకు ఇబ్బంది కలుగుతుందని ఈ సేవధ్యంలో గ్రామసంచాయతీ పాలకవర్గం, బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులకు ప్రయోజనం చేరుకూర్చాలని అన్నారు. రైతులకు పంటలు పండాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే రెడ్యా నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆనకట్టను సందర్శించిన ఏఈ, డిఈ, ఎన్ఓ, సంబంధిత శాఖల అధికారులు ఆనకట్టను పరిశీలించారన్నారు. గ్రామంలో కొంతమంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు అంతా మేమే చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇసుక మాఫియాతో ఎమ్మెల్యే గాని, కార్యకర్తలకు గానీ ఎలాంటి సంబంధం లేదని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకోవాలని కార్యక్రమం మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంపల్లి లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్ టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దోసికేనా రామన్న,వార్డు సభ్యులు దోసికేనా జంపన్న, బూరుగడ్డ రవి, డైరెక్టర్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ కార్యకర్తల్లా మారిన పోలీసులు

- వచ్చే ఎన్నికల్లో పాలేరు నుంచే పోటీ
- 16న పార్టీ కార్యాలయానికి భూమి పూజ
- వైఎస్ షర్మిల

హైదరాబాద్, డిసెంబర్ 14 (యదార్థవాది) : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఎన్నికల రణక్షేత్రాన్ని ఫిక్స్ చేసుకున్నారు. తాను పోటీ చేయబోయే స్థానాన్ని డిసైడ్ చేశారు.తాను ఖమ్మం జిల్లా పాలేరు నుంచే పోటీ చేస్తున్నట్లు సూచన ప్రాయంగా ప్రకటించారు వైఎస్ షర్మిల. పాలేరు నియోజవర్గంపై ఫోకస్ పెడ్తున్నారని, తన్ని 16న అక్కడ కార్యాలయానికి భూమి పూజచేస్తామని ప్రకటించారు. త్వరలోనే పాలేరుపై కార్యాచరణను ప్రకటిస్తానని వెల్లడించారు. అన్ని నియోజకవర్గాలపై ఫోకస్ ఉంటుంది కానీ, పాలేరు బరిలో తాను ఉంటానని ప్రకటించారు. త్వరలోనే పాలేరులో జరగబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన వైఎస్ షర్మిల తనపాదయాత్రకు పైకోర్టు అనుమతి ఇవ్వడంపై స్పందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. తాను పాదయాత్ర చేసుకోవచ్చని కేసీఆర్ సర్కార్‌కు ముట్టికాయలు వేసినట్లు అదేశాలు ఇచ్చింది హైకోర్టు అని వ్యాఖ్యానించారు. తన పాదయాత్రను అడ్డుకునేందుకు కేసీఆర్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.తన పాదయాత్రలో బిఆర్ఎస్ గుండాలు తమపై దాడులు చేస్తున్నారని అన్నారు. దీక్ష ముగిసిన తరువాత కూడా తనను ఇంట్లోనుంచి అడుగుబయట పెట్టనివ్వడం లేదని ఆరోపించారు. పోలీసులకు కేసీఆర్ అదేశాలు ఇస్తూ తనను టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పోలీసులను పార్టీ కార్యకర్తలాగా కేసీఆర్ వాడుకుంటున్నారని తీవ్రవ్యాఖ్యలు చేశారు. పోలీస్ శాఖపై కేసు వేయాలని తాము నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎలాంటి కారణం లేకుండానే పోలీసులు తనను హౌస్ అరెస్ట్ చేస్తున్నారని ఆరోపించారు. తన హక్కులకు భంగం కలిగిస్తున్నారని పోలీసులపై కేసు వేస్తానని తెలిపారు.

నేషనల్ హైవే పై అక్రమ కట్టడాలు ఆగవా ?

సామాన్యులకు ఒక రూలు, పెద్దలకు ఒక రులా?

గోకవరం, డిసెంబర్ 14 (యదార్థవాది) : పేదవారు జీవనం కోసం రోడ్డు పక్కన గుడిసెలు వేసుకుని చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్న వారిపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు వారి జులుం ప్రదర్శిస్తూ పేదవారికి జీవితం లేకుండా చేస్తున్నారు. కానీ ఆర్థికంగా, రాజకీయంగా బలవంతన పెద్దలకు హైవే రూల్స్ వర్తించవా అని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాల ల వీరాంజనేయులు ప్రశ్నించారు. బుధవారం రామవరం భూరుగుహుండి మధ్యలో ఉన్న పెట్రోల్ బంక్ ను తనిఖీ చేయడానికి చర్చిన అర్డీవో, ఎంఆర్ఓ, ఇతర అధికారులను కర్రుకుల ప్రశ్నించారు. తక్షణమే హైవేని ఆనుకుని ఉన్న పెట్రోల్ బంకు పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా హైవే రోడ్డుకు ఆనుకొని ఇలాంటి అక్రమ నిర్మాణాలు కట్టడం వల్ల ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇలాంటివి హైవే పై మీరు ఎలా పర్మిషన్లు ఇస్తారని ఆయన ప్రశ్నించారు.పర్మిషన్లు ఇచ్చిన హైవే అథారిటీ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల మా ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు.

ఎన్నికలకు సిద్ధం కావాలి

ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 14 (యదార్థవాది): తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం 1 నుండి 19 వార్డుల వరకు జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో నిర్వహించారు. "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రియల్ టైం స్ట్రైటజీ పై జరిగిన అవగాహన సదస్సు జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పార్టీని, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం , అధికార పార్టీ వైఫల్యాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరిస్తూ వారి సమస్యలపై ఇంటింటికి వెళుతున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రత్యామ్నాయ పాలనను హైలైట్ చేసి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి పంపించాలన్నారు. స్థానికులతో మిస్డ్ కాల్ ఇప్పించి, అసెంబ్లీలో తీవ్రతను, అధికార పార్టీ వైఫల్యాలను ప్రజలందరికీ తెలిసేలా చెయ్యాలని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త, నాయకులు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా హైర్తి చేయాలని కోరారు. 2024 లో జరగబోయే ఎన్నికల రణక్షేత్రంలో ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త ఒక సైనికుడిలా అధికార పార్టీ వైఫల్యాలపై పోరాటం చేసి జగన్మోహన్ రెడ్డిని గద్దె దించి పసుపు జెండా ఎగరేయాలని, అప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాబోయే సంవత్సరం పాటు తెలుగుదేశం పార్టీ శ్రేణులు కష్టపడాలని హితబోధ చేశారు.

మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులను వేగవంతం చేయాలి



డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

తిరుపతి, డిసెంబర్ 14 (యదార్థవాది) : మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి ఆదేశాలు జారీ చేసారు. రహదారులు పెరగడం వలన నగరం అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి అన్నారు. అంకుర హాస్పిటల్ ప్రక్కన వెలుతున్న మాస్టర్ ప్లాన్ రోడ్డును, బిరో సారీంటా పోరూమ్ ప్రక్క నుండి వెలుతున్న మాస్టర్ ప్లానింగ్‌రోడ్డును ఆయన పరిశీలించారు.కొన్నిచో అనుమతితో 12 మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.తిరుపతి నగరం అభివృద్ధి చెందాలంటే రహదారులు పెరగాలనే ఉద్దేశ్యంతో మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతుందన్నారు.తిరుపతి నగరాభివృద్ధిలో భాగంగా నగరానికి తూర్పు వైపున 12 మాస్టర్ ప్లాన్ రోడ్లను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఇప్పటికే గెస్ట్ లైన్ ప్రక్క నుండి రేడియంట్ రోడ్ హిరోహెరీంటా పోరూమ్ వరకు వేసిన అన్నమయ్య మార్గ్, డిలిజర్ హాస్పిటల్ వైపు నుండి వేసిన వై.ఎస్.ఆర్ మార్గ్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు నుండి కొంత మేరకు ఉపసమనం లభించందన్నారు.తిరుపతి అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డికి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేసారు. ట్రాఫిక్ ఇబ్బందుల నుండి మెరుగైన రోడ్లు నిర్మిస్తున్న ఈ ప్రభుత్వానికి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో స్థాండింగ్ కమిటీ సభ్యులు తమ్ముడు గణేష్, 3వ వార్డు అధ్యక్షులు వెంకటేష్ రాయల్ మాస్టర్ ప్లాన్ రోడ్ల పొలిటికల్ పొలిటికల్ సమన్వయ కర్త చింతలచెను గోపి పద్మావతిపురం వైస్చైర్మన్ నాయకులు గణపతి నాయుడు,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు..

కలెక్టర్ల ద్వారా అర్హులను ఎంపిక చేయాలి

మేడ్చల్, డిసెంబర్ 14 (యదార్థవాది) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను లక్ష్యాలకు విరుద్ధంగా అధికార పార్టీ కార్యకర్తలకు పళ్ళింటో ఫలహారంగా పంచి పెడుతూ ఎమ్మెల్యేలు అర్హులకు అన్యాయం చేస్తున్నారని కెవిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగనిగళ్ల బాలయ్య విమర్శించారు. కెవిఎస్ ఆధ్వర్యములోని దళిత బంధు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని జిల్లా అధనపు కలెక్టర్ నరసింహా రెడ్డికి వినత పత్రం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేలకు ఎంపిక బాధ్యత అప్పగించి అర్హులకు అన్యాయం చేస్తూ అధికార పార్టీ కార్యకర్తలకు వరంగా అందిస్తుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 100చొప్పున ఇచ్చిన దళిత బంధు ఉరికో కోటి ఇంటికో ఈక లాగా ఉందని ఎద్దేవా చేశారు. దళిత బంధు రాజకీయ పథకమా? ప్రభుత్వ పథకమా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం నియోజకవర్గానికి 1500 చొప్పున కేటాయించి నిని కలెక్టర్లకు అధికారం ఇచ్చి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. మూడెకరాల భూమిలో, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో అర్హులకు అందజేశారు. దళితులకు 300 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితుల బడ్జెట్ ధనవంతులకు ఖర్చు చేస్తుందన్నారు. తెరాస పాలనలో దళితులకు అడుగడుగునా అన్యాయమే జరిగిందన్నారు. ప్రభుత్వం దళిత బంధు పారదర్శకంగా అమలు చేయకపోతే ప్రగతి భవన్ ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిఎస్ ఎల్లమ్మ, సత్యమ్మ, రజిత, నర్సింగరావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఏఆర్ ఎస్ఐ మృతి

నారాయణపేట, డిసెంబర్ 14 (యదార్థవాది) : నారాయణపేట జిల్లాలో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఏఆర్ఎస్ఐ మృతి చెందిన సంఘటన ఆర్డీస్ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈపీఎం స్ట్రైంగ్ రూమ్ వద్ద చోటుచేసుకుంది. వినరాల్లోకి వెళితే మహబూబ్నగర్ జిల్లా బాల్ నగర్ మండలం తిరుమలగిరి తండాకు చెందిన మనోహర్ రావు (57) నారాయణపేట జిల్లాలో ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నాడు కాగా కుటుంబంతో మహబూబ్నగర్ లో స్థిరపడ్డాడు. నారాయణపేట లోని ఆర్డీస్ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈపీఎం స్ట్రైంగ్ రూంవద్ద పోలీస్ గార్డు(బందోబస్సు) ఏర్పాటు చేయగా ఇక్కడవిధులు నిర్వర్తిస్తూ పడుకునే మంచంపైనే గుండె పోటుతో మృతి చెందాడు. వినయం తెలుసుకొన్న, డి.ఎస్.పి.కె.సత్యనారాయన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఏ.ఆర్.ఎస్.ఐ మనోహర్ రావు మృతి బాధాకరమని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబాన్ని పోలీస డిపార్టుమెంట్ తరపున అన్నిరకాలుగా ఆదుకుంటామని, వారికి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ త్వరగా అందేటట్లు చూస్తామని డి.ఎస్.పి తెలిపారు. లోతు ఉద్యోగులు మనోహర్ రావు అకాల మరణం బాధాకరమని వివారం వ్యక్తం చేశారు.

మన్యం వీరుడు పాడెం

వీరయ్యకు ఘన స్వాగతం



పినపాక, డిసెంబర్ 14 (యదార్థవాది) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్ష బాధ్యతలు రెండవసారి చేపట్టి, మొదటి సారి పినపాక నియోజకవర్గంలో అడుగు పెట్టిన సందర్భంగా మన్యం వీరుడు పాడెం వీరయ్యకి గాలువా కప్పి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం పార్టీ కార్యాలయంలో పాడెం వీరయ్యతో జెండా ఎగరేసి కొబ్బరికాయ కొట్టడంజరిగింది.మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాడెం వీరయ్యకి మనోహరి డీసీసీ పదవి రావడం పై ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొండబిని శ్రీను, పాసుగోటి చందర్ రావు, అత్తి లక్ష్మీనారాయణ,యాలంబాబు,బుజ్జిబాబు, చందా పరమప్రసాద్, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి గట్ల శ్రీనివాసరెడ్డి గంగిరెడ్డి వెంకటరెడ్డి పోలిబోయిన శ్రీ వాణీ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్లాప్ వారోత్సవాలు

యలమంచిలి, డిసెంబర్ 14 (యదార్థవాది) : స్వచ్ఛ సంకల్పంలో భాగంగా క్లాప్ ప్రోగ్రామ్ ద్వారా పారిశుద్ధ్య వ్యర్థ పదార్థాల నిర్వహణ లో ప్రజలు భాగస్వామ్యం కావాలని మున్సిపల్ చైర్మన్ తోట కృష్ణవేణి అన్నారు. క్లాప్ వారోత్సవాల్లో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధి 13వ వార్డు సచివాలయంలో వార్డు ప్రజలతో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలను శుభ్రపరచడం మెరుగు పరచడం యూస్ యొక్క ప్రధాన లక్ష్యమని, పొడి చెత్త,తడి చెత్త వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు వేరువేరుగా అందించాలన్నారు.హెచ్ఎం కంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమములో సానిటరీ ఇన్స్పెక్టర్, సానిటరీ సెక్రటరీస్, సచివాలయ సిబ్బంది, వార్డ్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.